ప్రజాశక్తి

బుధవారం 15 ఫిబ్రవరి 2023 8 పేజీలు





ఎన్‌టిఆర్ కృష్ణా

శాస్త్రీయంగా ఆలోచించమంటే

అసహనం ఎందుకు?

❁పుస్తక మహోత్సవంలో వక్తలు ❁అలజడికి మతోన్మాదుల యత్నం ❁బిజెపి నేతలపై దళిత సంఘాల ఆగ్రహం

"మోడీ 20 ఏళ్లు' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : దేశంలో జరుగుతున్న పరిణామాల్ని శాస్త్రీయంగా ఆలోచించాలని ప్రజలను కోరుతుంటే కొంతమంది అసహనం వ్యక్తం చేయటం హాస్యాస్పందంగా ఉందని పలువురు వక్తలు అన్నారు. విజయవాడలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్న 33వ విజయవాడ పుస్తక మహోత్సవంలో మంగళవారం విశాలాంధ్ర పబ్లికేషన్స్ ప్రచురించి పుస్తకాల ఆవిష్కరణ సభ జరిగింది. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ సంపాదకులు గడ్డం కోటేశ్వరరావు అధ్యక్షతన ఈ కార్యక్రమంలో ముందుగా డాక్టర్ దేవరాజు మహారాజు రాసిన 'దేశంలో గౌరవనీయులైన మూర్ఖులు' పుస్తకాన్ని విశ్రాంత ప్రొఫెసర్ అంజయ్య ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని గడ్డం కోటేశ్వరరావు పరిచయం చేస్తూ చరిత్రలో సామరస్యతని దృష్టిలో పెట్టుకోవటంతోపాటు శాస్త్రీయ దృక్పథాన్ని కూడా అలవాటు (మిగతా 6లో)

హిందూ మతోన్మాదుల అసహనం

సభకు అధ్యక్షత వహించిన గడ్డం కోటేశ్వరరావు మాట్లాడుతున్న సమయంలో వేదిక దిగువన ఉన్న కొంతమంది హిందూ మతోన్మాదులు అలజడి సృష్టించే ప్రయత్నం చేశారు. తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ గట్టిగా నినాదాలు చేశారు. దీంతో వేదిక వద్ద వాగ్వాదం చోటుచేసుకుంది. బుక్‌ఫెస్టివల్ కన్వీనర్ డి.విజయకుమార్ వేదికపై నుంచి కిందకు వచ్చిన వారిని సముదాయించారు. పుస్తక ప్రదర్శనలో ఇలాంటి సంఘటనలకు తావు లేదని చెప్పి సమస్యను సద్దుమణిగేలా చేశారు.

'మోడీ 20 ఏళ్లు' పుస్తకావిష్కరణ

పుస్తక మహోత్సవ్‌లో ఎమెస్కో ప్రచురించిన "మోడి 20 ఏళ్లు' పుస్తకాన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు ప్రకాష్ జవదేకర్, మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఐవైఆర్ కృష్ణారావు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు, ఎమెస్కో అధినేత విజయకుమార్ పాల్గొన్నారు.

బిజెపి నేతలు భూకబ్జాలకు పాల్పడ్డారని దళిత సంఘాల నిరసన

పుస్తక మహోత్సవంలో ముందుగా జరిగిన సభలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపి ప్రకాష్ జవదేకర్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు పాల్గొన్నారు. సభ అనంతరం మంత్రి కిషన్‌రెడ్డి వెళుతున్న సమయంలో....బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజుతోపాటు పలువురు బిజెపి నేతలు భూకబ్జాలకు పాల్పడ్డారని, వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యాన వినతి పత్రం సమర్పించేందుకు ప్రయత్నించారు. మంత్రి వారిని పట్టించుకోకపోవడంతో దళిత సంఘాల నేతలు పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ సమయంలో సభావేదిక వద్ద అలజడి నెలకొంది. పోలీసులు వారిని అడ్డుకుని మంత్రికి అక్కడి నుండి పంపివేశారు.



బహుమతి ప్రదానం చేస్తున్న స్టెప్ ఎమ్‌డి కె.శారదాదేవి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు తదితరులు

విద్యార్థి, యువకుల్లో మనో వికాసానికి

యూత్ ఫెస్ట్‌లు దోహదం

❁స్టెప్ ఎమ్‌డి కె.శారదాదేవి ❁విజేతలకు బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి - విజయవాడ : విద్యార్థులు, యువకుల మనో వికాసానికి యూత్ ఫెస్ట్‌లు ఎంతో దోహనం చేస్తాయని కమిషనర్ ఆఫ్ యూత్ సర్వీసెస్ (స్టెప్) ఎం.డి కె.శారదాదేవి అన్నారు. విజయవాడ యూత్ ఫెస్ట్ ఆధ్వర్యాన తొమ్మిది రోజులపాటు నిర్వహించిన క్రీడా, సాంస్కృతిక పోటీల్లో విజేతలకు మంగళవారం బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నగరంలోని ఎంబి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ ఎన్నో వ్యయప్రయాసాలకోర్చి యూత్ ఫెస్ట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. యువత చెడు వ్యసనాలవైపు మళ్లకుండా ఇటువంటి యూత్‌ఫెస్ట్‌లు మరిన్ని నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుకు తమ వంతు సహాయ సహకారాలుంటాయని తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ సమయపాలనతోపాటు ప్రతి అంశం పట్ల సృజనాత్మకంగా ఆలోచించడం, వత్తిడికి లోను కాకుండా ముందస్తు ప్రణాళికతో ముందుకు సాగడం వంటి మూడు ప్రధాన అంశాలను విద్యార్థులు, యువకులు అలవర్చుకుంటే వారు అనుకున్న లక్ష్యాలను సాధించగలుగుతారని అన్నారు. పూర్ణా హార్ట్ ఇనిస్టిట్యూట్ ఎండి, డిఎం డాక్టర్ ఎ పూర్ణానంద్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమన్నట్లుగా ఆరోగ్య నియమాలను పాటించాలని, ఆ దిశగా కూడా పలు కార్యక్రమాలు నిర్వహిస్తే బాగుంటుందని అన్నారు. విజయవాడ యూత్ ఫెస్ట్ నిర్వాహుకులు భవిష్యత్‌లో నిర్వహించే ఇటువంటి మంచి కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఉంటుందన్నారు. ప్రముఖ డాక్టర్ మాకినేని కిరణ్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల నాయకత్వ లక్షణాలు పెరుగుతాయన్నారు. విజయవాడ యూత్‌ఫెస్ట్ వర్కింగ్ ప్రెసిడెంట్ జి.విజయ్‌ప్రకాష్ మాట్లాడుతూ యూత్ ఫెస్ట్ నేపథ్యాన్ని వివరించారు. ముఖ్యఅతిధులుగా (మిగతా 6లో)

టూరిస్ట్ పోలీస్ అవుట్ పోస్టులు ప్రారంభం



విజయవాడ ప్రకాశం బ్యారేజి వద్ద అవుట్‌పోస్టును ప్రారంభిస్తున్న కమిషనర్ కాంతి రాణా టాటా, చిత్రంలో కలెక్టర్ ఎస్.డిల్లీరావు తదితరులు

ప్రజాశక్తి - వన్‌టౌన్, మచిలీపట్నం అర్బన్, ఇబ్రహీంపట్నం : ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో మంగళవారం ఆంధ్రప్రదేశ్ టూరిస్ట్ పోలీస్ అవుట్ పోస్టులను ప్రారంభించారు. విహారయాత్రలకు వచ్చిన పర్యాటకుల భద్రతా సౌకర్యార్థం రాష్ట్రంలోని పలు ముఖ్యమైన పర్యాటకు ప్రదేశాలలో వీటిని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. వీటిని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర డిజిపి కె.వి.రాజేంద్రనాథ్ రెడ్డి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. దీనిలో భాగంగా ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రకాశం బ్యారేజ్ వద్ద ఏర్పాటు చేసిన ఇంద్రకీలాద్రి టూరిస్ట్ పోలీస్ అవుట్ పోస్టును కమిషనర్ కాంతి రాణా టాటా, జిల్లా కలెక్టర్ డిల్లీ రావు, డి.సి.పి విశాల్ గున్ని, భవానీ ఐలాండ్ వద్ద ఏర్పాటు చేసిన అవుట్ పోస్టును డి.సి.పి మేరీ ప్రశాంతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డిసిపి మోకా సత్తిబాబు, ఎస్‌బిఎ డిసిపి సి.హెచ్.లక్ష్మీపతి, కనకదుర్గ దేవస్థానం ఇఒ భ్రమరాంబ, పశ్చిమ డివిజన్ ఎసిపి డాక్టర్ కె.హనుమంతరావు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు. అలాగే ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం వద్ద అవుట్ పోస్టును విజయవాడ సిటీ అడ్మిన్ డిసిపి, వెస్ట్ డివిజన్ డిసిపి ప్రారంభించారు. మచిలీపట్నం మంగినపూడి, మోపిదేవిల్లో టూరిస్ట్ పోలీస్ స్టేషన్లను కృష్ణాజిల్లా ఎస్‌పి జాషువా ప్రారంభించారు.



బీచ్‌లో అవుట్‌పోస్టును ప్రారంభిస్తున్న ఎస్‌పి జాషువా

పోలీసుల దాడిపై

విద్యార్థి, యువజన సంఘాలు, సిపిఎం నిరసనలు



మచిలీపట్నంలో నిరసన తెలుపుతున్న నేతలు



విజయవాడలో నిరసన

ప్రజాశక్తి - విజయవాడ, మచిలీపట్నం, గన్నవరం : కృష్ణా విశ్వవిద్యాలయంలో ఎస్ఎఫ్ఐ నేతలపై పోలీసుల దాడిని ఖండిస్తూ మంగళవారం పలుచోట్ల విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యాన నిరసన కార్యక్రమాలు జరిగాయి. విశ్వవిద్యాలయంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, విద్యుత్ షాక్‌కు గురైన ఇద్దరు విద్యార్థునులకు న్యాయం చేయాలని కోరిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు పవన్ కుమార్‌పై పోలీసులు దాడిచేసి వంటిపై బట్టలు తొలగించడాన్ని ఖండిస్తూ విజయవాడ లెనిన్ సెంటర్ లో విద్యార్థి, యువజన సంఘాల అధ్వర్యంలో నిరసన తెలిపారు. పోలీసుల వైఖరిని ఖండిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కె.ప్రసన్నకుమార్, ఎ.అశోక్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ బాబు, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న, పిడిఎస్యు కేంద్ర నాయకులు ఏ రవిచంద్ర, పిడిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గనిరాజు మాట్లాడుతూ పోలీసుల వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సభ్య సమాజం తలదించుకునే విధంగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలన్నారు. లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎం.సోమేశ్వరరావు, విజయవాడ నగర కార్యదర్శి రాజేష్, ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి సాయి, పిడిఎస్యు నాయకులు రామకష్ణ ఎస్ఎఫ్ఐ నగర నాయకులు కుమారస్వామి, బాలు తదితరులు పాల్గొన్నారు. అమానుషంగా దాడిచేసిన ఎస్ఐ డి.వాసు, కానిస్టేబుల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని సిపిఎం మచిలీపట్నం నగర కమిటీ ఆధ్వర్యంలో కోనేరు సెంటర్‌లో నిరసన తెలిపారు. ఈసందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం, సీనియర్ నాయకులు కొడాలి శర్మ, జిల్లా నాయకులు వి.జ్యోతి, నగర నాయకులు సిహెచ్.జయరావు మాట్లాడుతూ పోలీసుల వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ ధర్నాలో (మిగతా 6లో)

పొట్లూరి వెంకట హరిప్రసాద్‌కు డాక్టరేట్



ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: గంగూరులోని ధనేకుల ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజనీరింగ్ విభాగ అధ్యాపకుడు పొట్లూరి వెంకట హరిప్రసాద్‌కు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేశారు. 'ఎన్‌హాన్సింగ్ క్లౌడ్ డేటా సెక్యూరిటీ యూజింగ్ మెసీన్ లెర్నింగ్ టెక్నిక్స్' అనే అంశంపై డాక్టర్ జి.గంగాధరరావు పర్యవేక్షణలో హరిప్రసాద్ పరిశోధన పూర్తి చేశారు. ఏఎన్‌యూ నుండి డాక్టరేట్ పొందిన హరిప్రసాద్‌ను కళాశాల చైర్మన్ ధనేకుల రవీంద్రనాథ్ ఠాగూర్, కార్యదర్శి ధనేకుల వెంకట భవానీ ప్రసాద్, డైరెక్టర్ డీకేఆర్‌కే రవిప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కడియాల రవి, డీన్ అకడమిక్స్ డాక్టర్ ఆర్.సత్యప్రసాద్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ కె.సౌమ్య, ఇతర బోధనా సిబ్బంది అభినందించారు.

23న రూరల్ మండల సమావేశం

ప్రజాశక్తి-విజయవాడరూరల్: విజయవాడ రూరల్ మండల పరిషత్ సమావేశం ఈ నెల 23వ తేదీన జరగనున్నట్లు ఎంపిడిఓ బి.భార్గవి తెలిపారు. ఎంపిపి చెన్ను ప్రసన్నకుమారి అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో శాఖల వారీగా సమీక్ష, పలు అభివృద్ధి పనులపై సభ్యులతో చర్చించనున్నట్లు చెప్పారు.

ఉపాధ్యాయుల నిరసన

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం ఇబ్రహీంపట్నం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఏపిటిఎఫ్ ఇబ్రహీంపట్నం శాఖ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాసిం మాట్లాడుతూ విద్యారంగంలో ప్రభుత్వం అమలుపరుస్తున్న నూతన విధానాలు రాష్ట్రంలో విద్యాభివద్ధికి దోహదపడకపోగా తీవ్రంగా నష్టపరుస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ఏ మీడియంలో పాఠశాలలు నడుస్తున్నాయో విద్యార్థులకు ఏ మీడియంలో బోధించాలో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. సిపిఎస్‌ను రద్దు చేయాలని, ఉపాధ్యాయులకు అదనపు పని భారాన్ని తగ్గించాలని, పెండింగ్‌లో న్న పిఎఫ్, ఏపీజిఎల్ఐ సరెండర్ లీవ్, బకాయిలను వెంటనే చెల్లించాలని తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల శాఖ అధ్యక్షులు టి.వెంకటేశ్వరరావు ఇతర నాయకులు పాల్గొన్నారు.



పొట్టలో సర్జరీ క్లాత్

- మైలవరంలో ప్రైవేట్ ఆస్పత్రి నిర్వాకం
- రోగి పరిస్థితి విషమం
- బంధువుల ఆందోళన

ప్రజాశక్తి మైలవరం: కడుపునొప్పి తగ్గడం లేదని ఆసుపత్రికి వస్తే సర్జికల్ క్లాత్‌ను కడుపులోనే ఉంచి సర్జరీ చేయడంతో రోగి ప్రాణాపాయ స్థితికి చేరుకుంది. ఈ సంఘటన ఎన్టీఆర్ జిల్లా మైలవరంలో ఆలస్యంగా వెలుగు చూసింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... కృష్ణాజిల్లా బందరుకు చెందిన కొరివిడి శివపార్వతి కడుపునొప్పితో ఇబ్బందిపడుతూ మైలవరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరింది. వైద్యులు శివ పార్వతికి వైద్య పరీక్షలు నిర్వహించి సర్జరీ చేసి గర్భసంచి తొలగించారు. సర్జరీ అనంతరం రెండు మూడు రోజుల తర్వాత మరలా కడుపు నొప్పి రావడంతో వైద్యున్ని సంప్రదించింది. స్కాన్ చేసి పరిశీలించగా ఏమీలేదని మందులు ఇచ్చి పంపించారు. అనంతరం ఆమె బందరు వెళ్లిన తర్వాత తరచుగా కడుపునొప్పి రావడంతో విజయవాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిని సంప్రదించారు. మైలవరంలో జరిగిన సర్జరీని రీ ఓపెన్ చేయగా కడుపులో సర్జికల్ క్లాత్ ఉన్నట్లు గుర్తించారు. దీని వల్ల ఏడు పేగులు పాడైపోయి రోగి ప్రాణాపాయ స్థితికి రావడంతో వెంటనే క్లాత్‌ను తొలగించి సర్జరీ చేశారు. అనంతరం బంధువులు మైలవరంలోని ప్రైవేట్ ఆసుపత్రికి వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టారు. ఆస్పత్రి యాజమాన్యం రోగి బంధువులతో చర్చించి నష్ట పరిహారం ఇచ్చేలా రాజీ కుదుర్చుకున్నట్లు తెలిసింది.


రోగి బంధువుల ఆందోళన

'కార్పొరేట్ల కోసమే కేంద్ర బడ్జెట్'

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో పేద, రైతు, కార్మిక వర్గాలకు ప్రాధాన్యత కల్పించకపోవడం బాధాకరమని మండల సిపిఎం నాయకులు అన్నారు. మంగళవారం సీపీఎం నేత పిడమర్తి బాబు నివాసం వద్ద గ్రామ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ కార్పొరేట్లకు మేలు చేసేదిలా ఉందని విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధరలు పెంచాలని ఆలోచన లేకుండా పోయిందని, ఎరువులు విత్తనాలు ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సీఐటీయూ కార్యదర్శి దారా నాగేశ్వరరావు, సీనియర్ నాయకుడు పెద్ద రాజు, కొండలు తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కలను నియంత్రించాలని వినతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలో పెరిగిపోతున్న వీధి కుక్కలను నియంత్రించాలని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావుకు కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, సామాజికవేత్త కర్లపాటి వెంకటశ్రీనివాస్‌రావు మంగళవారం వినతిపత్రం అందజేశారు. రేబిస్ వ్యాధికి ప్రధాన కారకంగా ఉన్న వీధి కుక్కలను నియంత్రించడానికి సంబంధిత శాఖల సమన్వయంతో కషి చేయాలని చైర్మన్‌కు విజ్ఞప్తి చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్, వాసవి ఇంటర్నేషనల్ రీజనల్ సెక్రటరీ కర్లపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యానికి వెంటనే డబ్బులు చెల్లించాలి

ప్రజాశక్తి-గంపలగూడెం: నవంబర్, డిసెంబర్ నెలలో ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు నగదు చెల్లింపు నేటికీ జరగకపోవడం శోచనీయమని ఎన్టీఆర్ జిల్లా రైతు సంఘం అధ్యక్షులు మద్దిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ దళారుల ఉచ్చులో పడకూడదని ప్రభుత్వం ఇచ్చిన సలహాలు సూచనల మేరకు రైతులు ప్రభుత్వానికి వివిధ ఆర్బీకెల ద్వారా ధాన్యాన్ని అమ్మారని వివరించారు. మొదట దశలో 21 రోజులకే రైతు ఎకౌంట్లో నగదు జమ అయిందని, అక్కడనుండి రకరకాల సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. రైతులు, కౌలు రైతులు అనేక రకాలుగా అప్పులు చేసి ధాన్యాన్ని పండించారని, చేసిన అప్పులు తీర్చే పరిస్థితి కూడా లేకపోయిందని రైతులు ఆవేదన చెందుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన దాన్యంలో కేవలం 10 నుండి 20 శాతం నగదు కూడా రైతులకు జమ కాలేదని తెలిపారు. ఇంతటి జాప్యం జరుగుతుందని ముందుగా రైతులకు తెలిసి ఉంటే ప్రభుత్వానికి అమ్మే వారి కాదేమోనని అన్నారు. ఇప్పటికైనా రైతు పడుతున్న ఇబ్బందులను క్షేత్రస్థాయిలో తెలుసుకొని వెంటనే నగదు జమ చేయాలని డిమాండ్ చేశారు.

అద్దె చెల్లించకపోవడంతో మైనింగ్ కార్యాలయానికి తాళం

ప్రజాశక్తి-నందిగామ: 14 నెలల నుండి అద్దె చెల్లించలేదని నందిగామ మైనింగ్ కార్యాలయానికి మంగళవారం ఇంటి యజమాని తాళం వేశారు. నందిగామలో గల గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయం బందరు తరలిపోవడంతో యజమానికి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా మైనింగ్ సిబ్బంది ఖాళీ చేయడానికి ప్రయత్నించారు. దీనిపై యజమాని మైనింగ్ అధికారులను నిలదీశారు. తనకు 14 నెలల నుండి ఎటువంటి అద్దె ఇవ్వకుండా సమాచారం ఇవ్వకుండా ఎలా ఖాళీ చేస్తారని యజమాని హనుమంతురావు ప్రశ్నించారు. పైఅధికారులకు ఫోన్లో ఫిర్యాదు చేయగా అద్దె బిల్లు వచ్చినప్పుడు ఇస్తామని సమాధానం చెప్పడంతో యజమాని విస్మయం వ్యక్తం చేశారు. అద్దె ఇచ్చిన తరువాతే ఖాళీ చేయాలని ఇంటి యజమాని కార్యాలయానికి తాళం వేశారు.



టిడ్కో గృహాలను సిద్ధం చేయాలి : ఉదయభాను

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పురపాలక సంఘం పరిధిలో మొత్తం 3168 టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే సామినేని ఉదయభాను తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో లీడ్ బ్యాంక్ అధ్యక్షతన టిడ్కో గృహాలపై పట్టణంలోని అన్ని బ్యాంక్ అధికారులతో ఎన్టీఆర్ జిల్లా టిడ్కో ప్రాజెక్ట్ ఆఫీసర్ చిన్నోడు, లీడ్ బ్యాంక్ మేనేజర్ కోటేశ్వరరావులతో కలిసి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ రుణాలు సుమారు రూ.40 కోట్లు బ్యాంకర్ల నుంచి మంజూరు కావాల్సి ఉండగా రూ.8 కోట్లు వరకు మంజూరైందన్నారు. మిగిలిన నిధులు కూడా త్వరలోనే విడుదలయ్యేలా చూడాలన్నారు. మార్చి 31 నాటికి లబ్ధిదారులకు బ్యాంకు లోన్లు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేసేందుకు బ్యాంకర్లు సహకరించాలని కోరారు. టిడ్కో గృహ సముదాయంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, హఫీజున్నిసా ఫిరోజ్ ఖాన్, పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ (బాజి), యువజన విభాగం అధ్యక్షులు ఆవల భవాని ప్రసాద్, మెప్మా పిడి విషలక్షి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉదయభాను

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT VIJAYAWADA

Arbitration Claim Petition No. 23/2022

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Rep. By it's Asst. Divisional Manager,
Governorpet Branch, Vijayawada.
.....Disputant

And

Lakavath Venkata Prasad Nayak & Others
….Opponents

Notice to Opponent No. 2

2. Chintala Lakshmi Prasanna,
W/o. Chintala Rajesh,
R/o. D. No. 21-174,
Veterinary Hospital, West Ibrahimpatnam,
Ibrahimpatnam, Krishna District.
(Opponent No.2)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to you and posted the case to 03-03-2023 for your appearance. So you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Vijayawada, D. No. 55-6-7A, Opposite to Priya Childeren Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada-520010 on 03-03-2023 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)
Hearing Date: 03-03-2023
A. Prasoon Kumar,
Advocate
Vijayawada

మహారాజశ్రీ 1 వ అధనపు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
ఒ.యస్: 1213/2021

చింతా వెంకటేశ్వర్లు -వాది

వర్సెస్

జలరాజు, తండ్రి గోపాలరావు
డోర్ నెం :46-4-10 : అంబేద్కర్ విగ్రహం దగ్గర
బెత్‌లెహమ్ నగర్, గుణదల, విజయవాడ **- ప్రతివాది**

పై దావాలో ప్రతివాది తనకు దిగువ షెడ్యూల్ ఆస్తిలో గల 4 వంతు ఆస్తిని వాదికి విక్రయించుటకు ఖరారు పడి రూ 10,75,000/- లు పూర్తి క్రయ ప్రతిఫలం స్వీకరించి తేది. 28.12.2020 దిన విక్రయ అగ్రిమెంటును వాదిపేర వ్రాయించి యిచ్చి వుండి వాది గారిచే అడుగబడియుండి కూడా వాదిగారు రిజిష్టరు చేయించుకొనుటకు సిద్ధముగా వున్నారని తెలిపినా కూడా విక్రయదస్తావేజు రాసి, రిజిష్టరు చేయుటకు రానందున వాది గారు శ్రీ కోర్టువారి ఎదుట దావా దాఖలు చేసి ప్రతివాది విక్రయ దస్తావేజు రాసి రిజిష్టరు చేయులానున ఆదేశిస్తూ వుత్తర్వులు కోరియుండగా ప్రతివాది గారి నోటీసు నిమిత్తం వాయిదా తేది. 21.2.2023ది కి వున్నందున ప్రతివాది ఆ రోజు ఉదయం గం 10.30 ని.లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గాని, లాయరు గారి ద్వారా గాని హజరు కాగలందులకు తెలుపడమైనది. లేనిచో ప్రతివాది పరోక్షముగా విని తీర్పు యివ్వబడునని తెలుపడమైనది.

: షెడ్యూల్ :

దిగువహద్దుల మధ్యస్థమైన, విజయవాడ కార్పొరేషన్ పరిధిలోని గుణదల బెత్‌లెహమ్ నగర్, డోరు నెంబరు 48-4-110 గల 148. చ.గజాల విస్తీర్ణములో గల బిల్డింగులో 4 వంతు.
తూర్పు: మునిసిపల్ రోడ్డు
దక్షిణం: శ్రీ ధనరాజు గారి ఆస్తి
పడమర: శ్రీ కె. సుబ్బారావు గారి ఆస్తి
ఉత్తరం: రోడ్డు

ఇట్లు
వేముల హజరత్తయ్యగుప్తా
న్యాయవాది
గాంధీనగర్, విజయవాడ-3
సెల్ నెం: 9848122167

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT VIJAYAWADA

Arbitration Claim Petition No. 36/2022

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Rep. By it's Asst. Divisional Manager,
Bandar Road Branch, Vijayawada.
.....Disputant

And

Kandula Aswani Kumar & Others
….Opponents

Notice to Opponents 1, 3 & 5

1. Kandula Aswani Kumar,
S/o. Nageswara Rao, R/o. D. No. 59/1,
Sivalayam Street, Kanchikacherla Post &
Mandal, NTR District (Opponent-1)
3. Pedasanaganti Venkata Rajani Kumari,
D/o. Ranga Rao, R/o. D. No. 16-132,
K.V. Commerce College Road,
Satyanarayanapuram,
Gudivada Krishna District.
(Opponent-3)
5. Ajimeera Bheemudu,
S/o. Sakru, R/o. D. No. 76-40-65/3,
Old MIG, F2, HB Colony,
Bhavanipuram, Vijayawada,
Krishna District.
(Opponent-5)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to you and posted the case to 03-03-2023 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Vijayawada, D. No. 55-6-7A, Opposite to Priya Childeren Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada- 520010 on 03-03-2023 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)
Hearing Date: 03-03-2023
A. Prasoon Kumar,
Advocate
Vijayawada

కలెక్టరేట్ ఎదుట విఆర్ఎల ధర్నా

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

గ్రామ రెవెన్యూ సహాయకులు (డిఎ 300)లకు వేతనంతో కలిపి పూర్తిగా ఇవ్వాలనీ, కనీస వేతనం రూ.26 వేలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఎపి గ్రామ రెవెన్యూ సహాయకులు సంఘం (విఆర్ఎ) కృష్ణాజిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కలక్టరేట్ ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు బొడ్డు వెంకటరత్నం, సిహెచ్ రాజేష్ మాట్లాడారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఫేస్ యాప్ ద్వారా అటెండెన్స్ వుండాలనే నూతన పద్ధతి పెట్టిందన్నారు. దీని ద్వారా విఆర్ఎలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. విఆర్ఎలలో ఎక్కువ మంది వయస్సు రీత్యా సచివాలయాలకు, తహశీల్దార్ ఆఫీస్‌కు వచ్చి ఫేస్ యాప్ ద్వారా అటెండెన్స్ ఇచ్చే పరిస్థితి లేదన్నారు. సచివాలయాకు, తహశీల్దార్ ఆఫీసులకు దూరంగా ఆవాస గ్రామాల్లో దూరంగా ఉంటున్నారన్నారు. ఎక్కువ మందికి సాంకేతిక ఉపయోగపించుకునేందుకు వయస్సు పై బడిన వారు, నామినీలుగా పనిచేస్తున్నట్లు వంటివారు ఫేస్యాప్ ద్వారా అటెండెన్స్ ఇవ్వటం సాధ్యం కాదన్నారు. గతంలో 2018లో కూడా ప్రభుత్వం వి ఆర్ఒ లందరూ బయోమెట్రిక్ వెయ్యాలనే నిబంధన తీసుకొచ్చినప్పుడు కూడా ఆచరణలో సాధ్యంకాదని చెప్పారని గుర్తుచేశారు. తమ యూనియన్ విజ్ఞప్తి మేరకు బయోమెట్రిక్ నుండి మినహాయింపు చేశారని గుర్తు చేశారు. ఫేస్ యాప్ ద్వారా అటెండెన్స్ వేయటం ద్వారా కలిగే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని విఆర్ఎలకు మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. విఆర్ఎల నుండి డిఎ తిరిగి చెల్లించాలని ఒత్తిడి తీసుకువచ్చి అన్ని జిల్లాల్లో రికవరీ చేశారన్నారు. మూడు సంవత్సరాలు పాటు నెలకు రూ.300 చొప్పున మూడేళ్లలో ఒకే సారి రూ.10వేలకుపైగా విఆర్ఎ లందరూ ప్రభుత్వానికి తిరిగి చెల్లించారన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో హక్కుగా వస్తున్న డిఎ ను విఆర్ఎలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. విఆర్ఎలకు రూ.10,500ల వేతనంతో పాటు డిఎ ను కూడా కలిపి ఇచ్చే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని, ఇప్పటి వరకు రికవరీ చేసిన డిఎను తిరిగి విఆర్ఎ ఖాతాలో జమచేయాలని డిమాండ్ చేశారు.అలాగే అర్హత కలిగిన వి ఆర్ ఏ లకు వి ఆర్ ఓ లుగా పదోన్నతి కల్పించాలని, భూసర్వే సందర్భంగా విఆర్ఎ లకు టీఎ, డిఎలు ప్రభుత్వమే చెల్లించాలన్నారు. విఆర్ఎ లకు అటెండర్, వాచ్మెన్లుగా ఉద్యోగోన్నతి కల్పించాలన్నారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు కు వినతి పత్రం అందజేశారు. ఈ దర్న లో ప్రభాకరరావు,రాఘవులు,వెంకట్రావ్‌తో పాటు జిల్లా నలుమూలల నుంచి విఆర్ఎలు పాల్గొన్నారు.



మచిలీపట్నంలోని కలెక్టరేట్ ఎదుట ధర్నాలో పాల్గొన్న విఆర్ఎలు

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్ధశాస్త్రం వాణిజ్య శాస్త్ర విభాగం ఎస్ఎస్ స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ లిటరసీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.ఉమారాణి అధ్యక్షత వహించారు. ఇండియన్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ అమిత్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. ఈ ఏడాది థీమ్ ఆర్థిక క్రమశిక్షణ యుత ప్రవర్తన ఆవశ్యకత గురించి తెలిపారు. అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ ఉమారాణి మర్యాద రామన్న కథ ద్వారా ఆర్థిక అక్షరాస్యత ఆవశ్యకతను తెలిపారు. ఈ సందర్భంగా గుడ్ ఫైనాన్షియల్ బిహేవియర్ యువర్ సేవియర్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ ఈ స్వచ్ఛంద సంస్థ కృష్ణాజిల్లా కోఆర్డినేటర్ కె.శ్రీనివాసరావు, అవనిగడ్డ బ్రాంచ్ కోఆర్డినేటర్ సుధీర్ కుమార్, భార్గవ ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పి బి సంధ్యశ్రీ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి శాంతకుమారి, వాణిజ్య, అర్థశాస్త్ర అధ్యాపకులు ఎ.వీర కుమారి, డాక్టర్ సిహెచ్ నాగరాజు, జీనా ఎలిజిబెత్ తదితరులు పాల్గొన్నారు.

సప్తగిరి గ్రామీణ బ్యాంక్ నూతన భవనం ప్రారంభం

ప్రజాశక్తి-ఘంటసాల

సప్తగిరి గ్రామీణ బ్యాంక్ ద్వారా ఖాతాదారులకు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని బ్యాంక్ చైర్మన్ ఏ.ఎస్.ఎన్.ప్రసాద్ అన్నారు. మంగళవారం ఘంటసాల సెంటర్ లో సప్తగిరి గ్రామీణ బ్యాంక్ నూతన భవనంలోకి మార్చిన సందర్భంగా ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. 2006 నుంచి బ్యాంక్ లాభాల బాటలో పయనిస్తోందన్నారు. అనంతరం ఖాతాదారులతో ఆత్మీయ సమావేశం నిర్వహించి చైర్మన్ వారు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేమూరి రజని కుమారి, ఏఎంసీ చైర్మన్ వేమూరి వెంకట్రావు, తహసీల్దార్ బి.రామానాయక్, రీజనల్ మేనేజర్ ఎన్.బ్రహ్మయ్య, విజయవాడ రీజినల్ మేనేజర్ జె.రామకష్ణ, గొర్రెపాటి గోపాలకష్ణ, జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట శ్రీరామకష్ణ, మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు బండి పరాత్పరరావు, ఘంటసాల బ్రాంచ్ మేనేజర్ రవితేజ, బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు పరిహారం ఎందుకివ్వరు : బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-చల్లపల్లి

చింతలమడ దళితవాడ ప్రజలు చేసుకున్న పాపమేమిటో అర్థం కావడం లేదని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. గతేడాది రోడ్డు ప్రమాదానికి గురై ఐదుగురు మృతి చెంది, దాదాపు 18 మంది తీవ్ర గాయాలపాలైన చింతలమడ గ్రామస్తులను మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ మంగళవారం పరామర్శించారు. బాధితుల ఇళ్లకు వెళ్లి వారి బాధలు స్వయంగా తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడారు. ప్రమాదం జరిగి దాదాపు తొమ్మిది నెలలు గడిచినప్పటికి ప్రభుత్వం వారికి నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. అవయవాలు కోల్పోయిన వారికి, భర్తలను కోల్పోయిన వారికి సైతం కనీసం పెన్షన్ కూడా మంజూరు చేయకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి భాదితులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ చల్లపల్లి మండల అధ్యక్షులు మోర్ల రాంబాబు, జిల్లా తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి పైడిపాముల కృష్ణకుమారి, మాజీ ఎంపీపీ యార్లగడ్డ సోమశేఖర ప్రసాద్, టీడీపీ నేతలు యార్లగడ్డ శ్రీనివాసరావు, జల్లూరి ప్రసాద్, నిడమానూరి దిలీప్ కుమార్, ఎంపీటీసీ మాలెంపాటి శ్రీనివాసరావు, జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, అవనిగడ్డ మండల ప్రధాన కార్యదర్శి కర్రా సుధాకర్, షేక్ నభీ ఘోరీ, రావి చిట్టిబాబు, గొరిపర్తి సుబ్బారావు, అడుసుమిల్లి నాగ మధు తదితరులు పాల్గొన్నారు

నిర్వాశితులకు న్యాయం చేయాలని సిఎంకు వినతి

ప్రజాశక్తి-గన్నవరం

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై సమీక్షా సమావేశం అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డిని స్వయంగా కలిశారు. గన్నవరం విమానాశ్రయం రన్ వే విస్తరణలో భాగంగా ఇళ్లు కోల్పోయిన 430 మంది నిర్వాశితులకు రూ.36 కోట్లు నష్టపరిహారం చెల్లించాలని ఎమ్మెల్యే వంశీ కోరారు. దీనికి సిఎం జగన్ సానుకూలంగా స్పందిస్తూ ధనుంజయరెడ్డిని ఫైల్ సిద్ధం చేయాలని సూచించారు. మాజీ మంత్రి, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని కూడా సిఎంను కలిసిన వారిలో ఉన్నారు.

జలక్రీడల శిక్షణా కేంద్రాన్ని పూర్తిచేయాలి

నాగాయలంక :

మండల కేంద్రమైన నాగాయలంకలో కృష్ణానది ఒడ్డున అసంపూర్తిగా ఉన్న జలక్రీడల శిక్షణా కేంద్రం భవనాన్ని తక్షణం పూర్తి చేయాలని ఎపి సంప్రదాయ మత్స్యకారుల సేవా సంఘం ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన నాగాయలంకలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జలక్రీడలకు సంబంధించి నాగాయలంక కృష్ణానదిలో ఉన్న అనుకూల పరిస్థితుల దృష్ట్యా గత తెలుగుదేశం ప్రభుత్వం రూ.3 కోట్లు కేటాయించగా, అప్పటి క్రీడలు యువజన శాఖల మంత్రి కొల్లు రవీంద్ర శంకుస్థాపన చేశారన్నారు. శ్రీరామపాదక్షేత్ర పుష్కరఘాట్ సమీపంలో ఒక షెడ్డు, పడవలు, అవసరమైన ఉపకరణాలతో పాటు శిక్షణ ఇచ్చేందుకు కోచ్‌ను కూడా నియమించారన్నారు. శిక్షణ పొందిన వారిలో ఇద్దరు బాలికలు జాతీయ స్థాయి క్రీడల పోటీల్లో పాల్గొగా ఒకరు రెండు పర్యాయాలు సిల్వర్ మెడల్ సాధించారని గుర్తుచేశారు.

హీరో జూమ్ స్కూటర్ విడుదల

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: టూ వీలర్లలో నెంబర్‌వన్ కంపెనీ హీరో మోటోరాక్ట్ ఆథరైజ్డ్ డీలర్ సాయి స్వర్ణిక మోటార్స్ ఆధ్వర్యంలో మంగళవారం కానూరులోని హీరో షోరూమ్ నందు సరికొత్త స్కూటర్ జూమ్ 110 సిసి విడుదల చేసింది. వాహనాన్ని పెనమలూరు సిఐ గోవిందరాజులు మార్కెట్లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా షోరూమ్ మేనేజర్ ఎస్.శ్రీనివాస్ మాట్లాడుతూ కార్నర్ బేడింగ్ లైట్స్, బ్లూటూత్ కనెక్టివిటీ, డిజిటల్ స్పీడోమీటర్, ఏరో డైనమిక్ డిజైన్, సైడ్ స్టాండ్ ఇండికేటర్, ఐబిఎస్ టెక్నాలజీతో సరికొత్త హంగులతో జూమ్ స్కూటర్‌ను రూపొందించారని తెలిపారు. జూమ్ స్కూటర్ ఎక్స్ షోరూమ్ ధర రూ.76,499 ఉందని, బుకింగ్స్ ప్రారంభించినట్లు తెలిపారు. టెస్టు రైడ్ సదుపాయం కూడా ఉందని తెలిపారు.



పబ్లిక్ టాయిలెట్లు ప్రారంభం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణాన్ని స్వచ్ఛ జగ్గయ్యపేటగా తీర్చిదిద్దడంలో భాగంగా స్థానిక చెరువు బజార్, మినీ బైపాస్ కూడలిలో నూతనంగా నిర్మించిన పబ్లిక్ టాయిలెట్స్‌ను మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ రంగాపురం రాఘవేంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రోడ్ల వెంబడి ఇరువైపులా చెట్లు నాటుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు తుమ్మల ప్రభాకర్ రావు, షేక్ హాఫీ జున్నిసా, పట్టణ వైసిపి అధ్యక్షులు ఆకుల బాజీ, యువజన విభాగం అధ్యక్షులు ఆవాల భవానీప్రసాద్, కౌన్సిలర్ వట్టెం మనోహర్, పాకలపాటి సుందరమ్మ, మున్సిపల్ కమిషనర్ వివి శివ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



శిలాఫలకం ఆవిష్కరణ

గత సంవత్సరంలో ఏర్పడిన మున్సిపల్ పాలకవర్గ శిలాఫలకంను మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ రంగాపురం రాఘవేంద్ర ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకవర్గం ఏర్పడిన ఈ సంవత్సర కాలంలో రూ.14 కోట్ల వ్యయంతో అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కృష్ణా జలాలను వంద శాతం ప్రజలకు అందించిన ఘనత తమ కౌన్సిల్ హయంలోనే జరిగిందన్నారు. అనంతరం పట్టణంలోని ఆరో వార్డులో సుమారు రూ.15 లక్షల వ్యయంతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు చైర్మన్ శంకుస్థాపన చేశారు.

క్రీడల్లో రాణిస్తున్న నున్న హైస్కూల్ విద్యార్థులు

ప్రజాశక్తి-విజయవాడరూరల్: నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడల్లో రాణిస్తున్నారు. జాతీయస్థాయి మహిళల సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్‌లో ఇద్దరు నున్న హైస్కూల్ విద్యార్థినులు లేళ్ల పూర్ణ శ్రీ, తురకా దివ్య రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించి అద్భుత ప్రతిభను కనబరిచారు. దీంతో ఈ ఏడాది అక్టోబర్‌లో గోవాలో జరగనున్న 37వ జాతీయ క్రీడలకు పూర్ణశ్రీ అర్హత పొందింది. ఇటీవల నరసరావుపేటలో జరిగిన ఎస్‌జిఎఫ్ఐ 66వ అంతర్ జిల్లాల సైక్లింగ్ పోటీలలో పాఠశాల పదో తరగతి విద్యార్థిని దర్శి పూజిత అండర్-19 బాలికల మాస్ స్టార్ట్ విభాగంలో కాంస్య పతకం సాధించింది. క్రీడాకారులను మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వజ్రాల భూపాల్‌రెడ్డి అభినందించారు. జాతీయ క్రీడలలో సాఫ్ట్‌బాల్‌కు పూర్ణశ్రీ ఎంపికకావడం ఎంతో గర్వకారణమన్నారు. విద్యార్థులను క్రీడలవైపు ప్రోత్సహిస్తున్న ఫిజికల్ డైరెక్టర్లు ముత్యాల వెంకటేశ్వరరావు, టి.విజయవర్మలను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ కామినేని కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు పివి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం ఉధృతం

విఆర్‌ఎల ధర్నాలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్



ప్రజాశక్తి-విజయవాడ: గ్రామ రెవెన్యూ సహాయకుల న్యాయమైన సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ హెచ్చరించారు. గ్రామ రెవెన్యూ సహాయకులకు డిఎ రూ.300 వేతనంతో కలిపి పూర్తిగా ఇవ్వాలని, కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని, ఫేస్ యాప్ ద్వారా అటెండెన్స్ వేయాలనే నిబంధనల నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఎపి గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్ వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ దశాబ్దాల తరబడి విధులు నిర్వహిస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకుల వేతనాలను రూ.26 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. నెలకు రూ.300 చొప్పున మూడు సంవత్సరాల డిఎ ఒకే సారి రూ.పది వేలకు పైగా విఆర్‌ఎల నుంచి ప్రభుత్వం రికవరీ చేసిందన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో హక్కుగా వస్తున్న డిఎను విఆర్‌ఎలు కోల్పోయారన్నారు. విఆర్‌ఎలకు వేతనంతో పాటు డిఎను కూడా కలిపి ఇచ్చే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని, ఇప్పటి వరకు రికవరీ చేసిన డిఎను తిరిగి విఆర్‌ఎల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. వయసు పైబడిన వారు, నామినీలుగా పని చేస్తున్న వారు ఫేస్‌యాప్ ద్వారా అటెండెన్స్ ఇవ్వడం సాధ్యం కాదన్నారు. గతంలోనూ యూనియన్ విజ్ఞప్తి మేరకు బయోమెట్రిక్ నుంచి మినహాయింపు ఇచ్చారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం.బాబురావు, విఆర్‌ఎ సంఘం నాయకులు కె శ్రీనివాసరావు, టి నరసింహారావు, ఎస్‌కె సైదులు, జి జానకిరామయ్య, కె గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కేన్సర్‌పై అవగాహనా ర్యాలీలు

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: రెడ్డిగూడెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, ఆరోగ్యకేంద్ర పరిధిలోని అన్ని హెల్త్ అండ్ వెల్నెస్ కేంద్రాలలో, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా కేన్సర్ గురుంచి అవగాహనా సైకిల్ ర్యాలీ, స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించారు. రెడ్డిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సందేశ్, డాక్టర్ చెన్నకేశవ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. **ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు :** మండల కేంద్రంలో ఆయుష్మాన్ భారత్, సైకిల్ ఫర్ హెల్త్ కార్యక్రమాన్ని స్థానిక వైద్యాధికారిణి ఇందిర ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, ఎఎన్‌ఎమ్‌లు, ఆశ వర్కర్లు, విద్యార్థులు గ్రామంలో సైకిల్ ర్యాలీ నిర్వహించి కేన్సర్ వల్ల వచ్చే అనార్థలపై అవగాహన కల్పించారు. **ప్రజాశక్తి-తిరువూరు:** తిరువూరు మండలం రాజుగూడెంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నరసింహనాయక్ ఆధ్వర్యంలో కేన్సర్ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.



రెడ్డిగూడెంలో ర్యాలీ

ప్రజాశక్తి-భవానీపురం: కేన్సర్‌ను తొలి దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి అన్నారు. మంగళవారం లేబర్ కాలనీలోని ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రం డాక్టర్ వసుంధర ఆధ్వర్యంలో కేన్సర్‌పై అవగాహన కల్పిస్తూ జిఎన్‌ఆర్ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు సైకిల్ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి మైలవరపు దుర్గారావు, స్కూల్ ప్రధానోపాధ్యాయులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిడమానూరులో ఢిల్లీ బృందం పర్యటన

ప్రజాశక్తి-విజయవాడరూరల్: రాష్ట్ర విద్యా వ్యవస్థలో అమలవుతున్న వివిధ పథకాలు, స్థితిగతులను అధ్యయనం చేయడానికి ఎస్‌సిఇఆర్‌టి నేతృత్వంలో ఢిల్లీ బృందం విజయవాడరూరల్‌లోని నిడమానూరు హైస్కూల్‌ను మంగళవారం సందర్శించింది. జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యా కానుక, డిజిటల్ విద్య, అమ్మఒడి, మనబడి నాడు నేడు, ద్విభాషా పాఠ్య పుస్తకాలు, ఇతర అంశాలు పరిశీలించారు. విద్యతో పాటు కళలు, వ్యాయామ విద్యలో విద్యార్థుల ప్రతిభను కూడా పరిశీలించారు. యోగ తదితర అంశాలలో ప్రదర్శించిన కార్యక్రమాలు ఆసక్తిగా తిలకించారు. ఢిల్లీలో జరుగుతున్న వివిధ కార్యక్రమాల గురించి కూడా వారు వివరించారు. అనంతరం సమగ్ర శిక్ష కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలపై ఎఎస్‌పిడి శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఫాకల్టీ ఎస్.సతీష్ సమన్వయం చేసారు. ఢిల్లీ టీంకి రాష్ట్ర పథకాల మీద ప్రదర్శనను హేమప్రసాద్ నిర్వహించగా సమగ్ర కార్యక్రమాలను సతీష్‌రెడ్డి నిర్వహించారు.



దుర్గమ్మ సన్నిధిలో ప్రముఖులు

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రి దుర్గమ్మను కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మంత్రి జి.కిషన్ రెడ్డి మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ పాలకమండలి ఛైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదాలు అందజేశారు. కేంద్ర మంత్రితో పాటు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి ఉన్నారు. అలాగే రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, శాసనమండలి సభ్యులు రఘురాజు, పివివి సూర్యనారాయణ రాజు, శాసనసభ్యులు బి.అప్పలనరసయ్య, గొర్ల కిరణ్‌కుమార్, కర్ణాటక రాష్ట్ర మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, చిన్నస్థాయి పరిశ్రమల శాఖ మంత్రి ఎన్.నాగరాజు అమ్మవారిని దర్శించుకున్నారు.



అన్నదాన ఏర్పాట్లు పరిశీలన

దుర్గగుడిలో జరిగే నిత్యాన్నదానం ఏర్పాట్లను మంగళవారం ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, పాలకమండలి సభ్యులు పరిశీలించారు. యాత్రికుల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. మహామండపం మూడో అంతస్తు వద్ద అన్నదానం క్యూలైన్లను, రెండో అంతస్తు వద్ద జరుగుతున్న అన్నదానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు కొన్ని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు కట్టా సత్తయ్య, బచ్చు మాధవీ కష్ణ, సహాయ కార్యనిర్వాహణాధికారి పి.చంద్రశేఖర్, పర్యవేక్షకులు లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



వీర జవాన్లకు నివాళి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

పుల్వామాలో వీరమరణం పొందిన జవాన్లకు షేర్ మహమ్మద్ పేట క్రాస్ రోడ్ సాయిబాబా టెంపుల్ సమీపంలో మంగళవారం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అన్నెపాగ కిషోర్‌బాబు, సీనియర్ టిడిపి నాయకులు దామాల ప్రసాద్, సతీష్ సాయి శివ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు:** పుల్వామా దాడిలో వీరమరణం పొందిన అమర జవాన్లకు గ్రామ సర్పంచ్ పద్మ కుమారి ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్యామ్ కుమార్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గంపలగూడెం:** స్థానిక గాంధీ సెంటర్ నుండి తోటమూల వరకు గంపలగూడెం ఎస్ఐ వి.సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

నిత్యావసర వస్తువులు అందజేత

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

పట్టణంలోని వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు తుమ్మలపూడి అలేఖ్య జన్మదినం సందర్భంగా పట్టణంలోని ఆర్యవైశ్య నిరుపేద కుటుంబాలకు మంగళవారం నిత్యావసర వస్తువులను టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరామ్ రాజగోపాల్, అమ్మాజీ అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు తుమ్మలపూడి అలేఖ్య మణి, వాసవి క్లబ్ రీజన్ సెక్రటరీ కొత్త కృష్ణారావు, వాసవి క్లబ్ నందనవనం అధ్యక్షులు యశోద నాగార్జున, వాసవి కపుల్స్ క్లబ్ కార్యదర్శి కోశాధికారి పెనుమూడి సత్యనారాయణ, కొత్త రమేష్ తదితరులు పాల్గొన్నారు.

హైవే సరిహద్దు గోడపై సర్వే

ప్రజాశక్తి-విజయవాడరూరల్

చినఅవుటుపల్లి-గొల్లపూడి నేషనల్ హైవేకి సరిహద్దు గోడలు నిర్మించవద్దని విజయవాడ రూరల్ మండలానికి చెందిన రైతుల ఆందోళనల నేపథ్యంలో జెసి నుపూర్ అజయ్ కుమార్, డిఆర్ఒ మోహన్‌కుమార్ నేషనల్ హైవే అధికారులతో మంగళవారం జాయింట్ సర్వే చేశారు. హైవే కాంట్రాక్ట్ సంస్థ గ్రామాల వద్ద రోడ్డుకు 30 అడుగులు వదిలి సరిహద్దు గోడల నిర్మాణానికి గడ్డర్లు పాతుతుండగా సమీప గ్రామాల రైతులు అభ్యంతరం చేశారు. రైతులు పండించిన వ్యవసాయోత్పత్తులు తీసుకెళ్లేందుకు రహదారి సదుపాయం లేకుండా మూసివేస్తున్నారని కలెక్టరుకు విన్నవించారు. జాతీయ రహదారికి సర్వీసు రోడ్డు ఉంటుందని చెబితే భూములు ఇచ్చామని, రైతులకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. దీంతో జాయింట్ సర్వే చేయాలని కోరగా ఆమేరకు నున్న, పాతపాడు, కండ్రిక, నైనవరం, అంబాపురం గ్రామాల వద్ద ఆమె పరిశీలన చేశారు. నివేదికను కలెక్టర్‌కు అందజేయనున్నట్లు జెసి తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ తహసీల్దార్ జాహ్నవి, సర్వేయర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



వెనిగండ్ల రాము ఫౌండేషన్ సహాయం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

మండలంలోని కవుతరం ఒకటో వార్డుకు చెందిన సింగవరపు లక్ష్మి, విష్ణుమూర్తుల సింహాచలం నిరుపేద కుటుంబీకులు వారు అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం సాయంత్రం మృతి చెందారు. మంగళవారం మతదేహాలను సందర్శించివారి కుటుంబ సభ్యులకు వెనిగండ్ల ఫౌండేషన్ తరపున మట్టి ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయల చొప్పున



నగదును అందజేస్తున్న పౌండేషన్ ప్రతినిధులు

ఆర్థిక సహాయాన్ని అందించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే గుడ్లవల్లేరు అంబేద్కర్ నగర్ కు చెందిన కంతేటి రాణి అనారోగ్యంతో మతి చెందగా వారి కుటుంబీకులక ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వెనిగండ్ల ఫౌండేషన్ ప్రతినిధి గొరుముచ్చు వెంకట నరసింహారావు మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గంలో కష్టాల్లో ఉన్న ప్రతి పేదవారికి విద్య ,వైద్యం ఉద్యోగాభివద్ధికి సహకారం అందించాలనే ఉద్దేశంతో టిడిపి పార్టీ సీనియర్ నాయకులు వెనిగండ్ల రాము ఈ వెనిగండ్ల ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. అలాగే అనారోగ్యంతో మతి చెందిన నిరుపేద కుటుంబాలకు మట్టి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెనిగండ్ల రాము సోదరుడు వెనిగండ్ల రామకష్ణ, టిడిపి మండల నాయకులు బొర్రా నాగేశ్వరరావు, చేదుర్తి పారటి రమేష్, ఫౌండేషన్ సభ్యులు పులి ప్రశాంత్, కేకే తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిపై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి-ఘంటసాల

కుష్టు వ్యాధిపై అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని, వ్యాధి పట్ల భయాందోళన చెందాల్సిన అవసరమైతే లేదని జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి గీతాభాయి తెలిపారు. మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని జనవరి 30వ తేదీ నుంచి ఈ నెల 13వ తేదీ వరకు జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన పక్షోత్సవ కార్యక్రమాలు జరిగాయి. మంగళ వారం ఘంటసాల పాలెం పి. హెచ్. సి ఆవరణలో



మాట్లాడుతున్న గీతాభాయి

ముగింపు సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఘంటసాల పాలెం, ఘంటసాల, శ్రీకాకుళం పి. హెచ్. సిల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఆమె మాట్లాడారు. అనంతరం ఏఎంవో పి. ఎస్. రాజు ఆధ్వర్యంలో రోగులకు రగ్గు, కంచం, గ్లాసు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ దోనె రజని - దోనె వెంకటేశ్వరరావు, జిల్లా లెప్రసీ ఆఫీసర్ వెంకటరావు, ఆర్. బి. ఎస్. కె కో-ఆర్డినేటర్ వేణుగోపాల్, డాక్టర్లు ప్రమోద్ కుమార్, దుర్గా భవాని, ప్రతిభా భూషణ్, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ సువర్ణరాజు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

తుమ్మలపల్లి కళాక్షేత్రం పేరు మార్చటం దురదృష్టకరం : బుద్ధ ప్రసాద్

ప్రజాశక్తి-అవనిగడ్డ

విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం పేరు మార్చడం పట్ల మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన పార్టీ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ ఆనాడు విజయవాడలో కళాక్షేత్రం ఏర్పాటుకు తుమ్మలపల్లి వారు భూరి విరాళ అందించగా కృష్ణాజిల్లాలో తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన ప్రముఖ కవి క్షేత్రయ్య పేరును కళాక్షేత్రానికి పెట్టాలని ఆనాటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి తలంచారని గుర్తుచేశారు. ఆనాటి నుండి తుమ్మలపల్లి వారి కళాక్షేత్రంగా వెలుగొందుతున్న కళాక్షేత్రం పేరును మార్చడం సరికాదన్నారు.

వెన్నుపోటు రాజకీయాలను సహించేది లేదు : వంశీ

ప్రజాశక్తి...గన్నవరం

'నాతో ఉంటున్నారు.. నేను ఇచ్చిన పదవులూ తీసుకున్నారు.. నా పేరు చెప్పుకొని అధికారుల వద్ద పైరవీలూ చేసుకుంటున్నారు.. అయినా...నా శత్రువులతో లాలూచీ పడి వెన్నుపోటు రాజకీయాలకు పాల్పడుతున్నారు.. ఇప్పటివరకూ ఓపిక పట్టాను. ఇక నుంచి అలాంటి వారిని ఉపేక్షించేది లేదు' అంటూ గన్నవరం ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ హెచ్చరించారు. యార్లగడ్డ వెంకట్రావు నిర్వహించిన ప్రైవేటు ఫంక్షన్ కార్యక్రమానికి గన్నవరం నియోజకవర్గం నుంచి వెళ్లి హాజరైన వైసీపీ నాయకుల్లో కొంతమందితో కేసరపల్లి పరిధిలోని పార్క్ హెలైట్ హోటల్లో మంగళవారం ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కో-ఆపరేటివ్ బ్యాంకు అధ్యక్షులుగా పనిచేసిన గన్నవరం మండలంలోని రెండు గ్రామాలకు చెందిన ఇద్దరు నాయకుల తీరుపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తంచేశారు. యార్లగడ్డ వెంకట్రావు, దుట్టా రామచంద్రరావు, దాసరి వెంకట బాల వర్ధనరావులను నమ్ముకుంటే నట్టేట్లో మునిగిపోతారన్నారు. రాజకీయంగా వాళ్లు అవుట్ డేట్ అయిపోయారనే విషయాన్ని ప్రజలు గుర్తించారన్నారు. కానీ కొంతమంది నాయకులే గుర్తించకుండా వాళ్ల వెనుక తిరుగుతున్నారని ఆ ఇద్దరి నాయకులను ఉద్దేశించి చెప్పారు. గన్నవరానికి చెందిన ఓ నాయకుడిని ప్రశ్నించగా వెంకట్రావు ఫంక్షన్‌కి వెళ్లడం లో తప్పేమీ లేదని సమాధానం ఇవ్వడంతో వంశీ కళ్ళెర్ర చేశారు. ఏంటి గొంతు లేస్తోంది అని గద్దించారు. ఆ తర్వాత వంశీ మాటల తూటాలువదిలారు. 'మీరు అడిగిందల్లా చేసి పెడుతున్నా.. అయినా ఎందుకో కొంతమంది నా శత్రువులతో లాలూచీ కథ నడుపుతున్నారు.. అదే నాకు నచ్చడం లేదు.. పైగా మనసుకు కష్టం కలిగిస్తోంది.. ఈ గన్నవరం నియోజకవర్గంలో నన్ను ఎలాగైనా ఓడించాలని ముగ్గురు దుష్ట శక్తులు



ప్రయత్నిస్తున్నారు.. సీఎం జగనే నా శక్తిని నమ్మి పార్టీని నా చేతుల్లో పెట్టారు. కానీ మేము పార్టీ నాయకులమే అని చెప్పుకుంటూ నాకు వ్యతిరేకంగా పార్టీలో కుంపట్లు పెట్టేందుకు (ఆ ముగ్గురు) దుష్ట త్రయం ప్రయత్నిస్తుంది. నన్ను రాజకీయంగా ఇబ్బంది పెట్టేందుకు నోటికి వచ్చినట్లు తిడుతూ.. లేని పోని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. అలాంటి వాళ్లతో మీరు మమేకంగా ఉండడం, అంతర్గత రాజకీయాలు చేయడం తద్వారా రాజకీయంగా తనను దెబ్బ కొట్టాలని అనుకోవడం.. ఇవన్నీ చేస్తుండటం తనకు చాలా ఇబ్బందిగా.. కష్టంగా ఉందన్నారు. నాలో మంచిని చూశారనీ, నిజమైన కోపాన్ని చూడలేదన్నారు. చూడాలని అనుకోవద్దనీ, ఈ నియోజకవర్గంలో ముగ్గురు కాదు.. 30 మంది గుంపుగా ఎగబడినా తననేం చేయలేరంటూ ఆగ్రహంతో ఊగిపోయారు. మీకు ఒకటే చెబుతున్నా ఉంటే తనతోనే ఉండాలనీ, లేదనుకుంటే నచ్చిన వాళ్ళ దగ్గరకు వెళ్లిపోండి అంటూ చురకలు అంటించారు. తనతో ఉంటూ వెన్నుపోటు పొడవాలని చూస్తే.. పరిస్థితులు దారుణంగా ఉంటాయన్నారు.



నివాళులర్పిస్తున్న ఆర్.రఘు, వై.నరసింహారావు తదితరులు

మురాల రాజేష్‌కు పితృవియోగం

ప్రజాశక్తి - గుడివాడ

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మురాల రాజేష్ తండ్రి భిక్షాలు మృతి చెందడం ఆ కుటుంబానికి తీరని లోటు ఆపార్టీ జిల్లా కార్యదర్శి వై. నరసింహారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ రఘు తెలిపారు. మండవల్లి మండలం ఉనికిలి గ్రామంలోని ఆయన నివాసంలో బిక్షాలు తీవ్ర గుండె నొప్పితో సోమవారం రాత్రి మృతి చెందారు. సమాచారం అందుకున్న ఆ పార్టీ నాయకులు మంగళవారం ఉనికిలి చేరుకుని భౌతికకాయాన్ని సందర్శించారు. రాజేష్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా నరసింహారావు, రఘు మాట్లాడుతూ ఉద్యమ భావాలు కలిగిన రాజేష్‌ని పార్టీకి అందించిన గొప్ప వ్యక్తి బిక్షాలు అని అన్నారు. ఉద్యమాల్లో పూర్తి బాధ్యతతో వ్యవహరిస్తున్న రాజేష్ కుటుంబీకులతో పాటు తండ్రి సహాయ సహకారాలు మెండుగా ఉండేవని చెప్పారు. పేద కుటుంబం నుండి వచ్చినప్పటికీ ఉద్యమాలలో నిలబడి పెత్తందారీ వ్యవస్థపై భూస్వాములపై, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజల పక్షాన నిలబడి రాజేష్ చేసిన పోరాటాలకు తండ్రి ఎంతో ప్రోత్సాహాన్ని అందించారని గుర్తుచేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్లం వెంకటేశ్వరరావు, కె. శివ నాగేంద్రం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వై. మధు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ సి పి రెడ్డి, టీవీ లక్ష్మణస్వామి, ఫౌండ్రీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వరరావు, సిపిఎం ఉయ్యూరు పట్టణ కార్యదర్శి బి రాజేష్, ఉంగుటూరు మండల కార్యదర్శి అజ్మీర్ వెంకటేశ్వరరావు, గన్నవరం కార్యదర్శి ఎం. ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ భారీ, బాపులపాడు మండల కార్యదర్శి బేతా శ్రీనివాసరావు, గుడ్లవల్లేరు మండల బాధ్యులు బివి శ్రీనివాసరావు, ఇసుక ముఠా యూనియన్ అధ్యక్షులు పి. ప్రభుదాస్, ఐద్వా జిల్లా కార్యదర్శి వి. జ్యోతి, ఐద్వా గుడివాడ పట్టణ అధ్యక్షురాలు పి. వీరమ్మ, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు బసవ అరుణ, ఐద్వా కార్యదర్శి పి. రజిని, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు రేపాని కొండ, ప్రజాశక్తి డివిజన్ ఇంచార్జ్ టీజీ ప్రకాష్ తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు భిక్షాలు పార్థివ దేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన అంతిమయాత్రలో పాల్గొన్నారు.

గడప గడపకూ మన ప్రభుత్వం

ప్రజాశక్తి-చల్లపల్లి

మండలంలోని యార్లగడ్డ సచివాలయ పరిధిలోని వెలివోలులో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం జరిగింది. అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్‌బాబు ఆధ్వర్యంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి నివాశితులతో మాట్లాడారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ పరిష్కారానికి కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇంటింటికి అందించిన సంక్షేమ పథకాల వివరాలు లబ్ధిదారులకు వివరిస్తూ బుక్లెట్లను అందించారు. రెండు నెలలైనా ధాన్యం అమ్మిన డబ్బులు రాలేదని, నివేశ స్థలాలకు పట్టాలిచ్చారు భూమి చూపించలేదని, ఇల్లు కట్టుకునేందుకు అనుమతులు ఇవ్వాలని ఫిర్యాదు స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. పొలాలకు వెళ్లే డొంక రోడ్డును బాగు చేయించాలని కోరారు. సమస్యలు వెంటనే పరిష్కరించేలా అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వెలివోలు,మాజేరు, లక్ష్మీపురం, యార్లగడ్డ సర్పంచులు వేములమడ రజిత, కల్లేపల్లి నాంచారమ్మ, కొల్లూరు కోటేశ్వరరావు, యార్లగడ్డ హేమాంజనేయ ప్రసాద్ మాజేరు,చల్లపల్లి పిఎసిఎస్ చైర్ పర్సన్స్ అరజా శివ శంకర్, పాగోలు ఫణి, ఎంపిటీసీ సభ్యులు మోపిదేవి ద్వారకానాథ్, కర్రా రవి,వైయస్ఆర్ సిపి నాయకులు తుమ్మల వెంకటేశ్వరరావు, యడ్ల జగదీష్, వెనిగళ్ళ జగదీష్ గ్రామ కన్వీనర్ కుంపటి గంగాధర రావు, పెనుముచ్చ ప్రతాప్ ప్రభుత్వ శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు



మాట్లాడుతున్న సింహాద్రి రమేష్‌బాబు

పేదల సంక్షేమానికి ప్రాధాన్యత : కైలే

ప్రజాశక్తి-పమిడిముక్కల

పేదల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ అన్నారు. పమిడిముక్కల మండలంలోని అలీనాకిపాలెంలో మంగళవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్న పథకాలు అన్ని తరగతుల ప్రజలకు ఎంతో మేలు



బుక్‌లెట్లను అందజేస్తున్న కైలే అనిల్‌కుమార్

చేకూరుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ప్రతినిధులు కొడమంచిలి మహేష్, కూచిపూడి రాంబాబు, కంబపు లక్ష్మయ్య, మట్టా మహేష్, పోలిమెట్ల వంశీకష్ణ, మండల కోఆప్షన్ సభ్యులు మీర్జా దినాయత్ అలీ, ఎంపీటీసీ సభ్యులు సజ్జాద్ అలీ, శొంఠి వెంకటేశ్వరావు, పాతూరి చంద్రపాల్, మారపాక మహేష్, రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంబపు రాంబాబు, ఎంపిటిసి సభ్యురాలు ఎం. వెంకటరమణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఇన్నర్ జిమ్ వైటల్‌తో అధిక దిగుబడి

ప్రజాశక్తి-మోపిదేవి

అపరాల సాగులో ఇండో ఫీల్ కంపెనీ వారు నూతనంగా ప్రవేశపెట్టిన ఇన్నర్ జిమ్ వైటల్‌తో అధిక దిగుబడులు సాధించొచ్చునని ఇండో లైఫ్ స్టేట్ హెడ్ మనోహర్ రెడ్డి తెలిపారు. బుధవారం రాత్రి మోపిదేవి మండల పరిధిలోని పెద్దకళ్ళే పల్లి గ్రామంలోని అర్జా వారి అమ్మ తల్లి కళ్యాణ మండపంలో అపరాల సాగు పై రైతు అవగాహన సదసులో ఆయన మాట్లాడారు. ఈ సదస్సులో ఇండో లైఫ్ కంపెనీ పంపిణీ దారులు బండి నరసింహ రావు , కంపెనీ సిబ్బంది గుర్రం శ్రీనివాస్ రావు , కొండవీటి సురేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మనోహర్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

శాస్త్రీయంగా ఆలోచించమంటే అసహనం ఎందుకు ?

చేసుకోవాలన్నారు. ఆవును పవిత్రంగా భావించే వారితో తాము విబేధించటం లేదన్నారు. కొంత మంది పనిగట్టుకుని అసహనం ప్రదర్శిస్తున్నారని చెప్పారు. పాడిపరిశ్రమలో ఆవు ప్రాధాన్యత ఎంత ఉందో వారికి తెలియదన్నారు. ఆవుపేడలో ఏముందో పరిశోధించటానికి డబ్బులు కేటాయిస్తారు గాని విశ్వవిద్యాలయాల్లో శాస్త్రీయ విజ్ఞాన పరిశోధనకు నిధులు కేటాయించరని విమర్శించారు. అనంతరం ముక్తవరం పార్థసారధి రాసిన 'నవలాలోకం-4' పుస్తకాన్ని భీమవరం ప్రభుత్వ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు కాకుమాని శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని శ్రీనివాసరావు పరిచయం చేస్తూ రచయిత పార్థసారధి కథలో పాత్రల పరిచయంతోనే నవల మొత్తం చదివిన అనుభూతి కలుగుతుందన్నారు. సభకు అధ్యక్షత వహించిన గడ్డం కోటేశ్వరరావు మాట్లాడుతూ తోటి మనిషి గౌరవించలేని వారు పశువులను కౌగిలించుకోమని చెప్పటం హాస్యాస్పదంగా ఉందన్నారు. గంగా జలం తాగితే మహిళలకు సుఖ ప్రసవం జరుగుతుందని, గంగా నదిలో ఉండే కొన్ని రాళ్లతో రుద్దితే కేన్సర్ నయమవుతందంటూ అశాస్త్రీయమైన పద్ధతులను ప్రచారం చేస్తూ ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులు యువతను తప్పుదారి పట్టిస్తున్నారని విమర్శించారు. మోడీకి భజన చేయటం శ్రేయస్కరం కాదని హితవు పలికారు. ఈ సందర్భంగా అతిథులకు బుక్‌ఫెస్టివల్ అధ్యక్షులు టి.మనోహర్‌నాయుడు పుస్తకాలను బహూకరించారు.

విద్యార్థి, యువకుల్లో మనో వికాసానికి యూత్ ఫెస్ట్‌లు దోహదం

విచ్చేసిన స్టెప్ ఎమ్‌డి శారదాదేవి, కలెక్టర్ డిల్లీరావు చేతుల మీదుగా కబడ్డీ, షటిల్, క్రికెట్, సాంస్కృతిక పోటీల్లో విజేతలకు నగదు బహుమతితోపాటు షీల్డు, సర్టిఫికెట్లను అందజేశారు. ఈకార్యక్రమంలో విజయవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సంపర శ్రీనివాసరావు, ప్రముఖ న్యాయవాది రమేష్, నిర్వాహుకులు ఐజాక్ న్యూట్రిన్, అపర్ణ, పీరు, యూత్ ఫెస్ట్ జనరల్ సెక్రటరీ పి.కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్.నాగేశ్వరరావు, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి అప్పన్న తదితరులు పాల్గొన్నారు. యూత్ ఫెస్ట్ చివరి రోజున నిర్వహించిన పాశ్యాత్య, జానపద నృత్యాల పోటీల్లో నగరంలోని వివిధ కళాశాలలు, పాఠశాలలు, వివిధ సంఘాలకు చెందిన యువతీయువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



గన్నవరంలో నిరసన

పోలీసుల దాడిపై విద్యార్థి, యువజన సంఘాలు, సిపిఎం నిరసన

కె.సుజాత, ఈడే.రామారావు, ఎం డి.యునాస్ తదితరులు పాల్గొన్నారు. పోలీసుల దాడిని సిపిఎం జిల్లా నాయకులు శీలం నారాయణరావు, ప్రజా సంఘాల నేతలు చేబ్రోలు బసవ పూర్ణమ్మ, బాజీ బాబు తదితరులు ఖండించారు. పోలీసుల దాడిని ఖండిస్తూ గన్నవరంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన విద్యార్థులు ఆందోళన చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ గన్నవరం నియోజవర్గ కార్యదర్శి చిల్లర రాజేష్ పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, VENKATA VIJAY NARALASETTY (Old Name), Resident of H.No. 2-189/B, Mantada, Pamidimukkala Mandal, Krishna District, Andhrapradesh-521256. My Name has been changed to VENKATA VIJAY NARALASETTI (New Name) Hereafter my name is known as VENKATA VIJAY NARALASETTI.

CHANGE OF NAME

I PARUPUDI PADMASREE, D/O.PARUPUDI SUBRAHMANYAM CHANGED MY NAME TO KAVURI PADMASRI, W/O.KAVURI PARDHASARADHI. AFTER MY MARRIAGE , HERE AFTER MY NAME CHANGED AS KAVURI PADMASRI, D.NO 23.25.2/1, SATYANARAYANAPURAM,VIJAYAWADA -11

లీగల్ ప్రకటన
మహారాజశ్రీ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, విజయవాడ. ఓ.ఎస్.నెం. 187/2021

బిట్వీన్:
లఖ్కంరాజు సాయి కృష్ణచైతన్య -వాది
అండ్
ఆత్మకూరి వెంకట దుర్గ రామకృష్ణ -ప్రతివాది

టు,
ప్రతివాది:- ఆత్మకూరి వెంకట దుర్గ రామకృష్ణ, తండ్రి శ్యామసుందరరావు,వయస్సు 58 సం॥లు, డో.నెం. 23-22-60/1, శివాలయం వీధి, సత్యనారాయణపురం, విజయవాడ-11.

పై నెంబరు దావాలో ప్రతివాది హాజరు నిమిత్తం గౌరవనీయులైన కోర్టు వారు ది. 24-02-2023వ తేదికి వాయిదా వేసి ఉన్నారు. కావున వాయిదా రోజున అనగా ది.24-02-2023వ తేదిన ఉదయం 10.30 ని॥లకు పైకోర్టులో హాజరై మీరు గాని మీ తరపు న్యాయవాది గారి ద్వారా గాని మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా వున్న ఎడల శ్రీకోర్టు వారికి తెలుపుకొనగలరు. లేని ఎడల శ్రీకోర్టు వారు పైనెంబరు దావాను మీ పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా తేది: 24-02-2023

ఇట్లు
వీరగాని వెంకటేశ్వరరావు
న్యాయవాది, మారుతీనగర్, విజయవాడ-4.
సెల్ నెం. 9392936379

IN THE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL, (PRINCIPAL DISTRICT JUDGE) AT: KHAMMAM
M,A.T.O.P.NO .325 OF 2021

BETWEEN :
Kanakapudi Sudha Rani and another ...Claim Petitioners
AND
V.Jamalaiah and others ... Respondents
To.
Dannapaneni Srinivasa Rao S/o Nageswar Rao, Age: Major, Occ: owner of Lorry bearing No. AP16 TH-9388. R/o H.No: 3-17, Rayanapadu, Vijayawada , Krishna Dt. Pin No.521241.

Take Notice that the above named Claim Petitioners have filed the above 0 P against the respondents claiming compensation. The above case is stands posted to 27-02-2023 for your appearance. Therefore, you are here by directed to appear before the Hon'ble court on 27-02-2023 at about 10-30 A.M. in person or through an advocate without fail. Failing which the matter will be decided ex-parte against you.

/ / by order of the Hon'ble court / /
15-02.2023
Khammam.

Yeginati Nageswar Rao
Advocate, Khammam.

బ్యాంకు గ్యారంటీ డాక్యుమెంట్ పోయినది

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ గ్రామ కాపురస్తులు కొత్త గోపిచంద్ తండ్రి వెంకట సాంబశివరావు చెందిన ఇండియన్ బ్యాంకు గ్యారంటీ ఒరిజనల్ డాక్యుమెంట్ పోయినది.బాపట్ల జిల్లా రెపల్లె బ్రాంచి ది.9.8.2014వ తేదిన జారీ చేసిన బ్యాంకు గ్యారంటీ డాక్యుమెంట్ నెం.02/2014-15. ఈ నెల 10వ తేదీన బస్సులో వేదాద్రి వెళ్ళి తిరిగి రేపల్లె వెళ్ళుతుండగా బస్సు మారి మరో బస్సు ఎక్కుతుండగా చిల్లకల్లు గ్రామంలో జారిపోయినవి. సదరు బ్యాంకు గ్యారంటీ డాక్యుమెంట్ ఒరిజనల్ దొరికిన వారు సెల్ నెం.7731001377 ఫోన్ చేసి అందజేయగలరు. తగిన పారితోషికం ఇవ్వబడును.

IN THE COURT OF THE HON□BLE XITH ADDL. DISTRICT JUDGE, KRISHNA AT GUDIVADA
O.S.NO. 7/2011

Between :
Dondapati Nageswara Rao... Plaintiff
and
Paladugu Gopala Krishnaiah (died) and six others ... Defendants
పై నెంబరు దావాలో Defendants Nos: 6 to 7
అనగా
Defendants No.6 to 7
D6 : Tummala Padmaja, W/o Tummala Veeraiah Chowdary, Hindu, age about 63 years, Jaya Lakshmi Aaprtment Flat No.103, Sainagar 2nd Road, Near Gas Company, Gannavaram, Gannavaram J.C.J.C.
D7 : Alla Krishna Kishore, S/o Alla Koteswara Rao, Hindu, age about 60 years, Advocate, society peta, Behind MRO Office, Brahmin Bazzar, Gannavaram, Gannavaram J.C.J.C.

వారికి శ్రీ కోర్టువారి ద్వారా పంపిన Summons Serve కానందున, సదరు Summonsను Substitute Service ద్వారా అమలు చేయుటకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పై నెంబరు దావాలోని Defendants Nos: 6 to 7 ది. 17-3-2023 తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట ప్రత్యక్షంగా గానీ, లేక పరోక్షంగా గానీ అనగా లాయరుగారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల పై నెంబరు దావాను పరోక్షంగా తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 17-3-2023

ఇట్లు
జి.ఎల్.ఎన్.వి.అప్పాజి, బి.కాం., బి.ఎల్.,
వాది తరపు న్యాయవాది, గుడివాడ.

మహారాజశ్రీ గౌరవ 12వ అదనపు జిల్లాజడ్జి గారి కోర్టులో, విజయవాడ
ఐ.ఎ. నెం. 684/2021 ఇన్ ఓ.యస్‌నెం.238/2019

బిట్వీన్:
1. ముక్కామల శ్యామలాకుమారి
2. మున్నంగి స్వర్ణబిందు ... పిటీషనర్స్/వాదులు
మరియు
పేరం కళ్యాణరెడ్డి అండ్ ఇతరులు
... రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

టు :
1. (రెస్పాండెంట్ / ప్రతివాది నెం.3)
కాకొల్లు రవికుమార్, తండ్రి : కోటేశ్వరరావు, హిందువు, వయస్సు 39 సం॥లు, ప్లాట్ నెం. 1723, ఎన్.ఎస్.సి.బోస్‌నగర్, కుందావారి కండ్రిక, విజయవాడ రూరల్ మండలం, ఎన్.టి.ఆర్.జిల్లా.
1. (రెస్పాండెంట్ / ప్రతివాది నెం.4)
మామిళ్ళపల్లి రఘునాథ్, తండ్రి : లేటు ప్రభాకరరావు, హిందువు, వయస్సు 60 సం॥లు, ప్లాట్ నెం.1, 2వ ఫ్లోర్, సాయిబాలాజీ టవర్స్, డోర్ నెం. 42-4-32/బి, లైబ్రరీ దగ్గర, రామకృష్ణాపురం, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా.

పై నెంబరు పిటీషన్ నందు పిటీషనర్/వాది మిమ్ములను ప్రతివాదులుగా చేర్చమని కోరుతూ పిటీషన్ దాఖలు చేసియున్నారు. అయితే సదరు పిటీషన్ నందు మీ హాజరు నిమిత్తం మీకు ఎన్ని పర్యాయములు కోర్టు నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, శ్రీ కోర్టువారి ఆదేశముల ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు ఇవ్వటం జరిగింది. కావున మీరు ది. 03-03-2023వ తేదీ ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, మీ అడ్వకేటుగారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియ చేసుకొనవలసియున్నది. లేనిచో మీ పరోక్షమున పై పిటీషను తీర్మానం చేయబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
వాయిదాతేది : 03-03-2023
// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం //

ఇట్లు
శిష్టా రాంప్రసాద్,
న్యాయవాది అండ్ నోటరీ,
మ్యూజియంరోడ్డు, గవర్నరుపేట,
విజయవాడ- 520002.
సెల్ : 94407 38144.

ఇంటి దస్తావేజులు పోయినవి

ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ రూరల్ మండలం, అంబాపురం గ్రామం, డోర్ నెం. 3-36, తోడేటి ఏసురత్నం, తండ్రి. వరప్రసాదరావు (లేటు) కాపురస్తులైన వారి యొక్క దస్తావేజు నెం. 1814/1998 గల విస్తీర్ణం 204 చ॥గ॥ ఆర్.ఎస్.నెం. 2/8 దాఖలా ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ పార్టీషన్ దస్తావేజులు ది. 13-02-2023 తేదీన అంబాపురం నుండి చిట్టినగర్, విజయవాడకు ఆటోలో వెళుతుండగా మార్గమధ్యంలో పోయినవి. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్‌కు గాని ఫోన్ నెంబర్‌కు గాని తెలియజేయగలరు.

చిరునామా :-
తోడేటి ఏసురత్నం,
తండ్రి. వరప్రసాదరావు (లేటు)
డోర్‌నెం. 3-36, అంబాపురం,
విజయవాడ రూరల్ మండలం,
ఎన్‌టిఆర్ జిల్లా - 520012
సెల్ : 93473 90192.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA
EP NO. 122/2021 IN ACP NO. 329/2018

Between:
Margadarsi Chit Fund Pvt.Ltd.,
Rep by its Manager, Governorpet, Vijayawada. -DHR
And
B.Venkateswara Reddy & Others - JDR□s
JDR No.1. Bhavanam Venkateswara Reddy, S/o. B.Venkata Reddy, Prop. M/s. Maheeswar Print N Pack, 26-17/1-10, NRP Road, Gandhi Nagar, Viajyawada.
JDR No.2. Illuru Venkateswara Rao, S/o. I. Narasaiah, Prop. M/s. Sri Manasa Fast Foods, 77-25-7/5, Nuzuvid Road, Payakapuram, Vijayawada.
JDR No. 4. Ubbarapu Srinivasa Rao, S/o. U.Venkateswarlu. Prop. M/s. Karthikeya Interiors, 27-23-6/6, Kyanamvari Street, Back Side of Mamatha Hotel, Governorpet, Vijayawada.
JDR No.5. Sureddy Narasimha Reddy., S/o. Pitchi Reddy, MG. PTNR, Sri Sureddy Medical And Fancy Stores, 41-29/1-37, SK. St., Chalasani Nagar, Krishna Lanka, Vijayawada.

Please take notice that the suit filed by the DHR for Recovery of Rs. 6,63,229/- with subsequent interest, costs etc., posted before the Hon□ble Court of the Principal Junior Civil Judge at Vijayawada, on 02-03-2023 either in person or through an advocate the matter will be decided exparte.

(By order in the court of the PRL Junior Civil Judge at Vijayawada)

Sunkara Rajendhara Prasad,
Advocate
Vijayawada

మహారాజశ్రీ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు విజయవాడ ఇ.పి.నెం. 42/2018 ఇన్ ఓ.యస్. నెం. 285/2016

Between:-
Sunkerla RamaKrishna - D.H.R.
VS
Smt. Ansari Jameela - J.D.R.
To,
Smt. Ansari Jameela, W/o. Mohammed Yamin Ansari, R/o. Door No. 26-146/2, Rama Rajya Nagar, Nageswara Rao Street, Vijayawada

పై నెంబరు ఇ.పిలో డి.హెచ్.ఆర్.కు, జె.డి.ఆర్.ఇవ్వవలసిన డిక్రీ బాకి క్రింద జె.డి.ఆర్ తాలూకా ఇస్తే హారు (షెడ్యూల్) దాఖాలా స్తిరాస్థినిపై కోర్టు వారు వేలమును ది.01-03-2023 నాడు ఉదయం 10.30. ని॥ నుండి జరపబడును. కావునా, ఎవరైనను సదరు ఆసక్తి గల వారు శ్రీకోర్టు వారి వేలం పాటలో పాల్గొన వచ్చును.

షెడ్యూల్

Krishna District (Now N.T.R. District) Ibrahim Patnam Sub-Register office, Gollapudi Village and Panchyat, Vijayawada Rural, in Gollapudi R.S.No. 405/1, 408/2, Door No. 26-84/5, Situated at Kala Nageswara Rao Street, Ramarajya Nagar, Near Kabela Center, Vijayawada Rural, being bounded by:-**East**:- Property of Macherla Krupavaram Sold to Koti Reddy Property and New. B.Durga Rao□s Property, **South**:- 16 Feet Road, **West**:- others Property,**North**:-,Railway donka within the above boundaries total an suitent of 300 Sq. Yds along with Asbestor shed sheet roof along with all electricity fittings, etc., etc, including all Basement rights
డి.హెచ్.ఆర్.విలువ రూ॥45,00,000/-
శ్రీకోర్టు వారి విలువ రూ॥ 48,00,000/-
వేలము తేది 01-03-2023

ఇట్లు
కే.వి. రత్నకర్,
న్యాయవాది, విజయవాడ
సెల్: 9849135012, 9963835391.

BEFORE THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL-CUM-XVI ADDITIONAL DISTRICT JUDGE AT NANDIGAMA M.V.O.P.NO.81/2022

BETWEEN:
Yalagala Naraynamma and two others ...PETITIONERS
And
Seelam Anku and two others ...RESPONDENTS.
To,
Annangi Srinu Son of Venkateswarlu, Hindu aged about 35 years, Insurer of the auto bearing No.AP07 TF 9366.R/o Sri Rukminipuram, Machavaram, Guntur District., PIN 522413, Phone:9676303131, with in the Jurisdiction of Guntur JCJ Court.

పై నెంబరు ఓ.పి.లో మీరు 2వ రెస్పాండెంట్ అయి ఉండి, మీకు ఎన్ని మార్లు నోటిసులు పంపించి యున్నను నోటిసులు అమలు జరగనందున శ్రీ కోర్టు వారు 2వ రెస్పాండెంట్‌కు నోటిసులు అమలు జరుపుటకు పత్రికా ముఖంగా ప్రచురణ పంపించుట ద్వారా నోటిసు అమలు చేయుటకుగాను ది.24.02.2023వ తేదీన తమ హాజరు నిమిత్తం వాయిదా ఇచ్చి ఉన్నారు. కావున పైన తెలియచేసిన తేదీకు మీరు స్వయంగా గాని లేక మీ న్యాయవాది ద్వారా గాని హాజరు అయి మీకు గల ఆక్షేపణలు శ్రీ కోర్టు వారికి తెలియచేసుకొనగలరు. లేని యెడల తమ పరోక్షమందు తీర్మానము చేయబడును.
శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో...

నందిగామ
13.02.2023.

ఇట్లు
షేక్ కరిముల్లా,
న్యాయవాది, నందిగామ

<u>ప్రకటన</u>
మహారాజశ్రీ భీమవరం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No. 370/2020 in
O.S. No. 176/2017

కందుల వెంకట నరసింహారావు
-పిటిషనరు/వాది
V/s
దాసరి వెంకట రామారావు మరియు వగైరాలు
-రెస్పాండెంట్లు/ప్రతివాదులు

13వ రెస్పాండెంటు:
గాలి శ్రీనివాస్, S/o. వెంకట్రావు, ఫ్లాట్ నెం. 435, శ్రీనివాస్ నగర్, బ్యాంకు కాలనీ, 8 క్రాస్ రోడ్, విజయవాడ.
14వ రెస్పాండెంటు:
గాలి వెంకటకృష్ణ, S/o. వెంకట్రావు, ఫ్లాట్ నెం. 435, శ్రీనివాస్ నగర్, బ్యాంకు కాలనీ, 8 క్రాస్ రోడ్, విజయవాడ.
15వ రెస్పాండెంటు:
మేకల సుబ్బలక్ష్మి, W/o. బెనర్జీ ప్రసాద్, ఫ్లాట్ నెం. 105, సాయిరామ్ అపార్ట్‌మెంట్, NH5, ఫ్రంట్ ఏజ్ రోడ్, గాయత్రీ నగర్, బెంజ్ సర్కిల్, విజయవాడ.
16వ రెస్పాండెంటు:
ఆబోతుల నారాయణమ్మ, W/o. శ్రీనివాసరావు, డోరు నెం. 27-1-8, ఆటో నగర్, విజయవాడ.

పై నెంబరు గ్రంధంలో 13వ రెస్పాండెంటు అయిన గాలి శ్రీనివాస్, 14వ రెస్పాండెంటు అయిన గాలి వెంకటకృష్ణ, 15వ రెస్పాండెంటు అయిన మేకల సుబ్బలక్ష్మి, 16వ రెస్పాండెంటు అయిన ఆబోతుల నారాయణమ్మ గార్లకు అనేక పర్యాయములు శ్రీయుత కోర్టు వారి ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను సమన్లు పంపినను అందుకొనక కాలయాపన చేయుచున్నారని, దానిపై శ్రీయుత కోర్టు వారు పేపరు ప్రకటనకు అనుమతి మంజూరు చేసియున్నారు. శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం **ది. 03-03-2023వ తేదీకి వాయిదా అయివున్నది.** కావున 13వ రెస్పాండెంటు అయిన గాలి శ్రీనివాస్, 14వ రెస్పాండెంటు అయిన గాలి వెంకటకృష్ణ, 15వ రెస్పాండెంటు అయిన మేకల సుబ్బలక్ష్మి, 16వ రెస్పాండెంటు అయిన ఆబోతుల నారాయణమ్మ **ది. 03-03-2023వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** తమ అభ్యంతరములు స్వయంగా గాని, తమ అడ్వకేటు గారి ద్వారా గాని శ్రీయుత కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలియచేసుకోవలెను. లేని ఎడల సదరు గ్రంధమును 13వ రెస్పాండెంటు అయిన గాలి శ్రీనివాస్, 14వ రెస్పాండెంటు అయిన గాలి వెంకటకృష్ణ, 15వ రెస్పాండెంటు అయిన మేకల సుబ్బలక్ష్మి, 16వ రెస్పాండెంటు అయిన ఆబోతుల నారాయణమ్మ గార్ల పరోక్షమున తీర్మానింపబడును అని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

అల్లూరి వెంకటేశ్వరరాజు
అడ్వకేటు, భీమవరం
ప్రాంతం: భీమవరం — వాది తరపు అడ్వకేట్
తేది: 10-2-2023 — సెల్:9848211102

ధాన్యం డబ్బులు మంజూరుచేయాలి

బంటుమిల్లి : ధాన్యాన్ని విక్రయించిన రైతులకు తక్షణమే వారి బ్యాంకు అకౌంట్లలో నగదు జమ చేయాలని ఏపి రైతు సంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి గొరిశెట్టి నాగేశ్వరరావు రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఎపి రైతుసంఘం ఆధ్వర్యంలో బంటుమిల్లిలోని సంఘ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ధాన్యం కొనుగోలు చేసిన 21 రోజులకే రైతుల ఖాతాలో డబ్బులు జమ చేస్తామని ప్రకటించిన రాష్ట్రప్రభుత్వం ఆచరణలో అమలు చేయటం లేదన్నారు. ధాన్యాన్ని విక్రయించి దాదాపు 35 రోజులైనప్పటికీ నేటికీ రైతుల ఖాతాలో డబ్బులు పడకపోవటంతో వారు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. ధాన్యం డబ్బులు, హమాలీ, రవాణా ఛార్జీలు కూడా ఖాతాల్లో జమచేయాలని కోరారు. ఇంకా రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని కాల పరిమితితో నిమిత్తం లేకుండా కొనుగోలుచేయాలని డిమాండ్‌చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం బంటుమిల్లి మండల కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్, సీనియర్ నాయకులు సుజ్ఞానం జనార్ధనరావు, సమ్మెట నాంచారయ్య, కంఠమనేని మురళీ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పాలక మండలి నియామకం

గుడ్లవల్లేరు : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారి దర్శనానికి పదిమంది సభ్యులతో నూతన ధర్మ మండలిని రాష్ట్ర ప్రభుత్వం ఈనెల ఎనిమిదో తేదీన నియామకం చేసినట్లు దేవస్థాన కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు.

ఆర్థిక అక్షరాస్యతా వారోత్సవాలు

గుడ్లవల్లేరు : ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా మండలంలోని గాదేపూడి గ్రామంలో సోషల్ సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్ మిషన్, ఇండియన్ బ్యాంక్, క్రాంతి



వదం ఆధ్వర్యంలో మంగళవారం డ్వాక్రా మహిళలకు గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బెజవాడ నాగరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళ ఆర్థిక లావాదేవీలపైనా అవగాహన కలిగి ఉండాలన్నారు. బ్యాంక్ ఖాతా ప్రారంభించి పొదుపు చేసుకుంటూ అభివృద్ధి చెందాలని కోరారు. సొసైటీ కౌన్సిలర్ ఎం.శాంతారావు మాట్లాడుతూ డిజిటల్ పేమెంట్లు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వెలుగు సిసి కుంచె వెంకటేశ్వర్లు మాట్లాడారు. పోలగాని శిరీష, షరీఫ్, డొక్కా మహిళలు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

ఆక్వాజోన్ల నమూనా పటాలు సిద్ధం చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)


జిల్లాలో ఆక్వాజోన్ సర్వే ప్రతిపాదనలకు సంబంధించి ప్రతి గ్రామానికి ఆక్వాజోనేషన్ మ్యాప్స్ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్లో ఆక్వాజోన్ రీసర్వే ప్రతిపాదనలకు సంబంధించి జిల్లా స్థాయి. కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లాలో అక్వాజోన్ నిర్ధారణలో సర్వే ప్రతిపాదనల నివేదిక సంబంధిత అధికారులు కమిటీకి సమర్పించగా, సదరు నివేదిక పై కమిటీ చర్చించింది. ఈ సమావేశంలో కలెక్టరు మాట్లాడుతూ ఆక్వా అనుమతులకు సంబంధించి ప్రభుత్వ నిబంధనలు తూచా తప్పక పాటించాలన్నారు. సిఆర్ జడ్ సమస్యలు ఉత్పన్నం కాకూడదని అన్నారు. జిల్లాలో సముద్రతీరం, నదీతీరం గల మండలాల్లో నిబంధనల మేరకు సీఆర్ జడ్ అధికారులు, భూగర్భజల వనరులశాఖ అధికారులు, రివర్ కన్జర్వేటర్, కాలుష్య నియంత్రణ అనుమతులు తప్పని సరిగా పొందాల్సివుందన్నారు. రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ బి.నాగిరెడ్డి మాట్లాడుతూ నాన్ ఆక్వాజోన్లో, నదీతీరాల వెంబడి రివర్ కన్జర్వెన్సీలో నిబంధనలకు విరుద్ధంగా ఆక్వా చెరువులు అక్రమ తవ్వకాలు నివారించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, కమిటీ సభ్యులు అధికారులు, అనధికారులు జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయాధికారి మనోహరరావు, జిల్లా జలవనరుల అధికారి కె. శ్రీనివాసరావు, భూగర్భజల వనరులశాఖ, సిఆర్ జడ్ అధికారులు, మత్స్యశాఖ ఎడీలు, ఎల్డీవోలు పాల్గొన్నారు.

త్వరగా రుణాలు మంజూరు చేయాలి : కలెక్టర్

గుడివాడలో టిడ్కో రెండు దశల్లో రుణాలు అవసరమైన లబ్ధిదారులకు రుణాల మంజూరు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాష బ్యాంకు అధికారులను ఆదేశించారు. మంగళవారం టిడ్కో, వివిధ బ్యాంకుల అధికారులు, మున్సిపల్, రిజిస్ట్రేషన్ శాఖల అధికారులతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడారు. గుడివాడలో టిడ్కో గృహాల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన, లబ్ధిదారులకు బ్యాంకు రుణాల మంజూరు, రిజిస్ట్రేషన్స్ అంశాలపై సమీక్షించారుటిడ్కో ప్రాజెక్ట్ డైరెక్టర్ చిన్నోడు, డిఆర్‌డిఎ పీడీ పీఎస్ఆర్ ప్రసాద్, జిల్లా రిజిస్ట్రార్ ఉపేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్ మెంట్)కు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. రంజిత్ భాష అన్నారు. రూ.4.86 కోట్లతో తాగునీటి సౌకర్యం కల్పన, రూ.3.30 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణం సంబంధించి అవసరమైన ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వానికి పంపినట్లు కలెక్టర్ తెలిపారు.డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ సత్యనారాయణరాజు, పంచాయతీరాజ్ ఎస్ఈ రమణారావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ కోఆర్డినేషన్ హరనాథ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్, పక్కన నాగిరెడ్డి తదితరులు

ఎస్తేరు రాణి కుటుంబానికి అండగా ఉంటాం : అనిత

గుడివాడ : తాడేపల్లిలో హత్యకు గురైన దళిత బాలిక స్వగ్రామమైన నందివాడ మండలం జొన్నపాడులో బాధిత కుటుంబ సభ్యులను మంగళవారం తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, టిడిపి నేతలు పరామర్శించారు. ఈ సందర్భంగా వంగలపూడి అనిత మాట్లాడుతూ ప్రభుత్వ చేతకానితనం వల్ల అమాయక ఆడబిడ్డలు మాన, ప్రాణాలు కోల్పోతున్నారని విమర్శించారు. సాక్షాత్తు సీఎం



మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న అనిత

ఇంటికి కూతవేటు దూరంలోనే దళిత బాలికను హత్య చేయడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం టీడీపీ తరపున రెండు లక్షల రూపాయల చెక్కును బాధిత కుటుంభ సభ్యులకు అందజేశారు.తాడేపల్లి సీఎం నివాసం సమీపంలో హత్యకు గురైన దళిత, అంథబాలిక ఎస్తేరు రాణి అంత్యక్రియలు స్వగ్రామం నందివాడ మండలం జొన్నపాడులో అంత్యక్రియలు జరిగాయి. ముందుగా జొన్నపాడులో బాలిక భౌతిక కాయానికి నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు, టీడీపీ నేతలు బాలిక కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, పోలాసి ఉమా, రమేష్ చౌదరి, దేవేంద్రుడు, అసిలేటి నిర్మల తదితరులు పాల్గొన్నారు. సిఎం ఇంటి కూత వేటు దూరంలో ఇలాంటి దుర్ఘటన జరగటం బాధాకరమని టిడిపి విభిన్న ప్రతిభ వంతల రాష్ట్ర అధికార ప్రతినిధి మజ్జాడ నాగరాజు ఖండించారు. టిడిపి విభిన్న ప్రతిభావంతుల విభాగ మచిలీపట్నం పార్లమెంట్ అధికార ప్రతినిధి కొడాలి వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు నిమ్మగడ్డ కృష్ణారావు, బొర్రా శ్రీనివాసరావు, దేవేంద్రుడు, గోపాలకృష్ణ, మరియదాసు తదితరులు పాల్గొన్నారు. ముందుగా ఎస్తేరు రాణి దారుణ హత్యకు నిరసనగా జొన్నపాడు గ్రామంలో రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత ధర్నా చేయాలనీ నిర్ణయించడంతో పోలీసులు గుడివాడ నియోజక వర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు తూము పద్మజ, అసిలేటి నిర్మలను గృహ నిర్బంధంలో ఉంచారు. టీడీపీ గుడివాడ నాయకులు దింట్యాల రాంబాబు, పోలాసి ఉమ, ఎం. రమేష్ చౌదరి, గోవాడ శివ తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లకు తోడుగా గృహ సారథుల సేవలు : పేర్ని

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

వార్డులు, గ్రామాల్లో నాయకుల అవసరం లేకుండా ప్రజల అవసరాలు, సమస్యలు పరిష్కారంలో వాలంటీర్లు కీలకపాత్ర పోషిస్తున్నారని వారికి తోడుగా ఇకపై గృహ సారధులు తమ అమూల్యమైన సేవలు అందించనున్నారని మాజీ మంత్రి, కృష్ణాజిల్లా వైసిపి అధ్యక్షులు, మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని) అన్నారు. స్థానిక విజయవాడ రోడ్డులోని గోల్డ్ కన్వెన్షన్ హాల్లో మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని చిలకలపూడి, కొబ్బరితోట, పరాసుపేట, భాస్కరపురం, బచ్చుపేట, జవ్వారుపేట, చింతగుంటపాలెం, శివగంగ ఏరియా, ఇనగుదురుపేట, రాజుపేట, చినగొల్లపాలెం, రుస్తుంబాద వివిధ డివిజన్లకు సంబంధించి 550 మంది గృహ సారధులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లకు ఏర్పాటుచేసిన శిక్షణలో ఆయన మాట్లాడారు. పేర్ని నాని మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాకే వాలంటీర్ వ్యవస్థ ఏర్పడిందన్నారు. మచిలీపట్నం నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్లు లంకా సూరిబాబు, తంటిపూడి కవితా థామస్ నోబుల్, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ సలార్ దాదా, అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ బొర్రా విఠల్ మండల కన్వీనర్ చిటికెన నాగేశ్వరరావు, శీలం బాబ్జీ, గూడవల్లి నాగరాజు(జీయన్నార్), మేకల సుబ్బన్న, మాడపాటి విజయలక్ష్మి వెంకటేశ్వరరావు, రాసంశెట్టి వాణిశ్రీ చంటి, వర్ధం సతీష్, గోపిశెట్టి సతీష్, షేక్ సాహెబ్, కాగిత జవహర్ (బుజ్జి), అస్గర్ అలీ, అజయ్, పలువురు కార్పొరేటర్లు, వార్డు ఇంచార్జ్ లు,పట్టణ వైసిపి సీనియర్ నాయకులు, కో ఆప్షన్ మెంబర్లు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వ్యాయామంతోనే సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

క్యాన్సర్ నియంత్రణకు శారీరక వ్యాయామం తప్పనిసరని జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ అన్నారు. మంగళవారం స్థానిక పరాసుపేట సెంటర్‌లో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బిపి, షుగర్, గుండె జబ్బులు, క్యాన్సర్,



మచిలీపట్నంలో

ఇతర అసంక్రమిత వ్యాధులపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు నిర్వహించిన మెగా సైక్లాథాన్ సైకిల్ ర్యాలీని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి సైకిల్ తొక్కి ఉత్సాహపర్చారు. వ్యాయామం చేయండి ఆరోగ్యంగా ఉండండి, యోగా ధ్యానం చేద్దాం. వ్యాధులను దూరం చేద్దాం అంటూ నినాదాలు ఇచ్చారు. అనంతరం జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్ మాట్లాడుతూ జిల్లాలో 357 వైయస్ఆర్ హెల్త్ క్లినిక్స్ ఉన్నాయని, వీటి ద్వారా ఇప్పటికే టెలికన్సల్టేషన్ ద్వారా వైద్య సేవలు అందిస్తున్న విషయం గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ ఎం.వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.గీతాబాయి, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, డిఐఒ డాక్టర్ శర్మిష్ట, పలువురు వైద్యులు,



వీరంకిలాకులో

వైద్య సిబ్బంది, వివిధ కళాశాల విద్యార్థులు, ఎన్ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

బంటుమిల్లి : మండలంలోని పెద తుమ్మిడి గ్రామంలో అజాది కా అమృత్ మహోత్సవంలో పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ వి.జయశ్రీ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో పెద తుమ్మిడి మాజీ సర్పంచ్ అర్జా చలమయ్య, హాస్పిటల్ సిబ్బంది, స్కూల్ టీచర్స్, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

గన్నవరం : (హనుమాన్ జంక్షన్) : బాపులపాడు మండలంలో బొమ్ములూరులో సైకిల్ ర్యాలీ జరిగింది. గ్రామ సర్పంచ్ విజయ్ భాస్కర్ మాట్లాడారు. ఉప సర్పంచ్ గరికిపాటి నాగలక్ష్మి, పార్టీ పెద్దలు మట్టా వెంకటేశ్వరరావు,యూత్ లీడర్ మట్ట వీరబాబు, ఏఎన్ఎం రమణి,శ్వేత,మెడికల్ సిబ్బంది,అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు. **పెదపారుపూడి :** యలమర్రు గ్రామంలో సార్వత్రిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడారు. డాక్టర్ కె.రాజేంద్రప్రసాద్, సూపర్‌వైజర్ సాయి కళ్యాణ్, ప్రధానోపాధ్యాయుడు వరుణ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయుడు సోము పాల్గొన్నారు. **మొవ్వ :** వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సైక్లింగ్ ఫర్ హెల్త్ కార్యక్రమం నిర్వహించారు. మండల వైద్య అధికారి ఎం.వేదరాజ్ మాట్లాడారు. డాక్టర్ సిహెచ్. రాజేశ్వరి, డి.శంకరరావు,సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **పమిడిముక్కల :** పమిడిముక్కల మండలంలోని పమిడిముక్కల, వీరంకిలాకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మద్దిరాడ, తాడంకి, కపిలేశ్వరపురం, ఐనపూరు, కూడేరు, చోరగుడిలో సైకిల్ ర్యాలీలు జరిగాయి. పమిడిముక్కల ఎస్ఐ సత్యనారాయణ, మండల డిప్యూటీ తహశీల్దార్ జోజిబాబు, పమిడిముక్కల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవ నారాయణ, ఆరోగ్య సిబ్బంది సుబ్బారావు, వెంకటలక్ష్మి, బుజ్జిబాబు, కృష్ణమోహన్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఇఎస్ఐ గుణదల ఆస్పత్రి, డిస్పెన్సరీల్లో

మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలి

ఇఎస్ఐసి సౌత్ జోన్ మెడికల్ కమిషనర్, జిపిఎంసి సబ్ కమిటీకి సిఐటియు వినతి



సునీతా చోప్రా, శేఖర్ రాజుకు వినతిపత్రాలు సమర్పిస్తున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : ఎన్‌టిఆర్ జిల్లాలోని ఇఎస్ఐసి డిస్పెన్సరీలు, గుణదల ఆస్పత్రిలో ఉద్యోగులు, కార్మికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, రిఫరల్ హాస్పిటల్స్‌లో పేషంట్లకు వైద్యాన్ని తప్పనిసరి చేయాలని, దీనికి భిన్నంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం ఇఎస్ఐసి సౌత్ జోన్ మెడికల్ కమిషనర్ సునీతా చోప్రా, జిపిఎంసి సబ్ కమిటీ మెంబర్ కె.వి.శేఖర్ రాజుకు సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా కమిటీ తరపున అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు వినతిపత్రాలు అందజేశారు. ఈమేరకు విజయవాడ గుణదలలోని ఇఎస్ఐసి కార్యాలయం విజయవాడలో ఇఎస్ఐ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మించాలని, ఈలోగా గుణదల ఇఎస్ఐ ఆస్పత్రిని అప్‌గ్రేడ్ చేయాలని, శిథిలావస్థకు చేరిన ఆస్పత్రిని అభివృద్ధి చేయాలని, అన్ని పని దినాల్లో అన్ని రకాల జబ్బులకు ఒపి సేవలందించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని అన్ని పరిశ్రమలు, సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులందరికీ ఇఎస్ఐ అమలుకు అన్ని పట్టణ, మండల కేంద్రాల్లో డిస్పెన్సరీలు ఏర్పాటు చేయాలని, విస్తృత ప్రచారం చేసి పథకం ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని, సూపర్ స్పెషాలిటీ ట్రీట్‌మెంట్‌కు రిఫర్ చేయటానికి పేషెంట్ 1 సంవత్సరం కంటిన్యూస్ సర్వీస్ కలిగి ఉండాలనే నిబంధనను ఎత్తివేయాలని, కంటి, దంత వైద్యానికి కూడా ఇదే షరతు పెట్టటాన్ని ఉపసంహరించాలని కోరారు. గుణదల ఆస్పత్రిలో న్యూరో, ఊపిరితిత్తులు, గుండె జబ్బులు, రేడియాలజీ విభాగాలతోపాటు ఎంఆర్ఐ, సిటి, ఆల్ట్రా సౌండ్ స్కానింగ్ వంటి పరీక్షలు చేసే యంత్రాలు ఏర్పాటు చేయాలని, అగ్ని ప్రమాదాల్లో గాయపడిన వారికి ప్రత్యేక సదుపాయాలు (ఎసి రూమ్, దోమతెరలు, ప్రత్యేక బెడ్లు) కల్పించాలని, గుణదల ఆస్పత్రి, జిల్లాలోని అన్ని డిస్పెన్సరీలు, పానల్ క్లినిక్‌ల్లో బిపి, షుగర్‌తో సహా అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని కోరారు.

రక్తదానంపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-వన్‌టౌన్: రక్తదానంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వైద్య నిపుణురాలు డాక్టర్ జాస్మిన్ సుల్తానా అన్నారు. పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఐసీసీ విభాగం ఆధ్వర్యంలో 'రక్తహీనత - స్వచ్ఛంద రక్తదానం' అంశంపై సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుల్తానా మాట్లాడుతూ రక్తహీనత వల్ల రక్తంలో ఆక్సిజన్ వాహక సామర్థ్యం తగ్గిపోతుందన్నారు. బలహీనత అనేది రక్తహీనత అత్యంత సాధారణ లక్షణమన్నారు. వైద్య నిపుణులు డాక్టర్ కల్యాణ్‌చక్రవర్తి మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండి సరైన బరువు కలిగిన వ్యక్తులు రక్తదానం చేయటం వలన ఎంతో మందికి ప్రాణదానం చేసినవారవుతారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పతాంజలిశాస్త్రి, ఐసీసీ కన్వీనర్ డాక్టర్ ఎ.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి పెద్ద పీట

ప్రజాశక్తి-మైలవరం: ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని గ్రామ సర్పంచ్ గరికపాటి మంజు భార్గవి అన్నారు. మండలంలోని హెల్త్ అండ్ వెల్నెస్ కేంద్రాల్లో మంగళవారం ఆరోగ్య మేళా నిర్వహించారు. స్థానిక పంచాయతీ కార్యాలయం నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యం రంగానికి అధిక నిధులు కేటాయిస్తుందని, ప్రజలు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

దాములూరు తిరుణాళ్ల ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-నందిగామ: దక్షిణ కాశీగా పేరు గాంచిన నందిగామ మండలం దాములూరు కూడలి గ్రామంలో



వేంచేసి ఉన్న శ్రీ సంగమేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఈ నెల 17వ తేదీ నుండి నాలుగు రోజులు పాటు ఆలయం వద్ద జరిగే తిరణాళ్ల ఏర్పాట్లను డిసిపి ప్రశాంతి మేరీ మంగళవారం పరిశీలించారు. ముందుగా శ్రీ పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ కనగాల వెంకటేశ్వరావు, కార్యనిర్వహణ అధికారి విభూపాల్, అర్చక స్వాములు శ్రీనివాస్ శర్మ, సుధీర్ శర్మ ఏర్పాట్ల గురించి వివరించారు. యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖల అధికారుల సహాయ సహకారాలతో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. బందోబస్తుపై సిఐ సతీష్‌తో మాట్లాడారు.

గ్రంథాలయ అధికారికి సన్మానం

ప్రజాశక్తి-విజయవాడ: స్థానిక సత్యనారాయణపురంలోని చిత్తరంజన్ శాఖా గ్రంథాలయం గ్రేడ్-2 గ్రంథాలయాధికారి పి.సంపత్ కుమార్‌ను కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ



చైర్‌పర్సన్ టిజె పూర్ణమ్మ శాలువాతో బుధవారం సత్కరించింది. గత నెల 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు చేతుల మీదుగా అధికారిగా అవార్డ్ పొందినందుకు కృష్ణాజిల్లా గ్రంథాలయ చైర్ పర్సన్ టి.జె.పూర్ణమ్మ శాలువాతో సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.కె ప్రణీత, కె.రాంబాబు, పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వెలంపల్లికి సత్కారం

ప్రజాశక్తి-వన్‌టౌన్: మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావును ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకముగా కలిసిన వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ దేరంగుల వెంకటరమణరావు, నగరాలు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జి శ్రీదేవి తదితరులు వెలంపల్లిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో మజ్జి శ్రీనివాసరావు, సాధు సత్యనారాయణ, నన్నం దుర్గా తదితరులు పాల్గొన్నారు.

దోబీ ఘాట్‌ను కూల్చడం దుర్మార్గం

ఎపి రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి భాస్కరయ్య



కూల్చివేసిన షెడ్డును పరిశీలిస్తున్న నాయకులు భాస్కరయ్య తదితరులు

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని 31వ డివిజన్ ముత్యాలంపాడు జివిస్ రాజు రోడ్డు ఏలూరు కాల్వ పక్కన ఉన్న దోబీ ఘాట్ రేకుల షెడ్డును మున్సిపల్ కార్పొరేషన్, ఇరిగేషన్ సిబ్బంది కూల్చడం దుర్మార్గమని ఆంధ్రప్రదేశ్ రజక వత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.భాస్కరయ్య అన్నారు. కూల్చిన షెడ్డును మంగళవారం సంఘం నాయకులు పరిశీలించారు. అనంతరం భాస్కరయ్య మాట్లాడుతూ రేకులు షెడ్డును తొలగించి వత్తిదారుల పొట్ట కొట్టడం అన్యాయమన్నారు. 30 ఏళ్ల నుండి రజక వృత్తిదారుల కుటుంబాలకు చెందిన అనేకమంది ఈ దోబీ ఘాట్‌లో వృత్తి చేసుకుని జీవనాధారం పొందుతున్నారని అన్నారు. ఈషెడ్‌తోపాటు కమ్యూనిటీ హాలును 1983లో అప్పుడు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్లో అధికారంలో ఉన్న వామపక్షాల హయాంలో రజక వత్తిదారుల సంక్షేమం నిమిత్తం మున్సిపల్ కార్పొరేషన్ నిధులతో నిర్మించారని గుర్తుచేశారు. ఆప్రాంతంలో ఉన్న రజక సామాజిక తరగతికి చెందిన వారు షెడ్డులో రజక వత్తి చేసుకుంటూ పక్కనే ఉన్న కమ్యూనిటీ హాలులో చిన్న చిన్న ఫంక్షన్లు, మీటింగులు నిర్వహించుకుంటూ పక్కన ఉన్న స్థలంలో ఉతికిన బట్టలు ఆరవేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. కొంతమంది పెత్తందారులు ఆ స్థలాన్ని కబ్జా చేసేందుకు గత కొంతకాలం నుంచి అనేక ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. దీనిలో భాగంగానే ఇటీవల ప్రజా ప్రతినిధులు చేసిన ఒత్తిడి మేరకు బట్టలు ఆరేస్తున్న ఇద్దరు ముగ్గురు మహిళలపై దౌర్జన్యం చేసి షెడ్డును కూల్చివేశారని తెలిపారు. నగరపాలక సంస్థ, ఇరిగేషన్ అధికారులు ఆ స్థలం రజక వత్తిదారులకే కేటాయించే విధంగా తగిన చర్యలు చేపట్టి వెంటనే షెడ్డు నిర్మించే రజకులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సంఘం రాష్ట్ర కోశాధికారి వి వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగాల నిర్మలమ్మ, నగర కమిటీ కార్యదర్శి కోరట్ల శ్రీనివాస్, నాయకులు ఆంజనేయులు, శ్రీనివాస్, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌డబ్ల్యుఎఫ్ నూతన కమిటీ ఎన్నిక



ప్రజాశక్తి-విజయవాడ: స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యుఎఫ్) ఎన్‌టిఆర్ జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శిగా సిహెచ్ పరమేశ్వరరావు, భాస్కరరావు ఎన్నికయ్యారు. కోశాధికారిగా శ్రీనివాసులు రెడ్డి, ప్రచార కార్యదర్శిగా బివి రావు, ఉపాధ్యక్షులుగా ఎఒ రావు, ఎ వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులుగా కెవి రావు, వాణిశ్రీ, దుర్గారావు ఎన్నికయ్యారు. సిహెచ్ పరమేశ్వరరావు అధ్యక్షతన సిఐటియు జిల్లా ఆఫీసులో మంగళవారం జరిగిన ఎస్‌డబ్ల్యుఎఫ్ కృష్ణాజిల్లా (రీజనల్) జనరల్ బాడీ సమావేశంలో ఈ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మయ్య, ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్‌కె జిలానీ బాషా, ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ సుందరయ్య, సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, అధ్యక్షులు ఎ వెంకటేశ్వరరావు, నాయకులు మాదాల వెంకటేశ్వర్లు, బిడిఆర్ రెడ్డి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఎస్‌డబ్ల్యుఎఫ్ బలోపేతానికి నూతన కమిటీ పని చేయాలని ఈ సందర్భంగా లక్ష్మయ్య కోరార. ఎపిఎస్ఆర్టీసితో పాటు రవాణా రంగంలో ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను ఎప్పటికప్పుడు అవగాహన చేసుకుంటూ ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం వారికి అండగా నిలవాలని ఆయన నూతన కమిటీని కోరారు.

ఆగస్టులో ద్విసహస్ర పద్య గళార్చన

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఆదికవి నన్నయ్య మహాభారతం రాసి వెయ్యి సంవత్సరాలు అవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని కేబీఎన్ కళాశాల ఆధ్వర్యంలో ఆగస్టు 22వ తేదీన ద్వి సహస్ర పద్య గళార్చనను నిర్వహించనున్నట్లు ఆ కళాశాల కార్యదర్శి తూనుకుంట్ల శ్రీనివాసు తెలిపారు. ఈ సందర్భంగా 108 పద్యాలను ఎంపిక చేసి విద్యార్థులతో ఒకే సారి పద్య పఠనం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎంపిక చేసిన పద్యాల సంకలన పుస్తకాన్ని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు మంగళవారం ఆవిష్కరించారని తెలిపారు. అలాగే కళాశాలలో జరిగిన ద్విసహస్ర పద్యగళార్చనకు వెంకయ్యనాయుడను ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.నారాయణరావు, తెలుగు అధ్యాపకులు డాక్టర్ కప్పగంతు రామకృష్ణ ఉన్నారు.



భూములివ్వకుండా లింగమనేని మోసం చేశారు : బిఎస్‌రావు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: చైతన్య గ్రూప్ విద్యా సంస్థల చైర్మన్ సంచలన ఆరోపణలు చేశారు. పారిశ్రామికవేత్త లింగమనేని రమేష్ తమను మోసం చేశారని తెలిపారు. మంగళవారం పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డులోని ఓ హోటల్‌లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలను విస్తరించేందుకు భూములు, భవనాలు ఇప్పిస్తామని చెప్పి తమతో డిపాజిట్లు రమేష్ సేకరించారన్నారు. 2013లో వివిధ చెక్కుల రూపంలో 310 కోట్ల రూపాయలు ఇచ్చినట్లు తెలిపారు. తీసుకున్న డబ్బుకు హామి చేస్తామని చెప్పి ఇప్పటి వరకు భూములు ఇవ్వకుండా మోసం చేశారన్నారు.

ఆరోపణలు అవాస్తవం : లింగమనేని రమేష్

చైతన్య విద్యా సంస్థల అధినేత బిఎస్‌రావు చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, నిరాధారమని లింగమనేని రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. బిఎస్ రావుకు తమకు ఆర్థిక, వ్యాపార వివాదాలు ఉన్న మాట వాస్తవమేనని, కేవలం 137 కోట్ల రూపాయల వివాదం మాత్రమే ఉందని పేర్కొన్నారు. వివాదం న్యాయ పరిధిలో ఉన్నందున దానిపై మాట్లాడటం సబబు కాదన్నారు.

సచివాలయంలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-నందిగామ: నగర పంచాయతీ పరిధిలోని 3వ సచివాలయాన్ని మంగళవారం మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎస్ జయరాం ఆకస్మిక తనిఖి చేశారు. రికార్డులను పరిశీలించారు. సచివాలయ సర్వీస్‌లపై అక్కడి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.